30-10-25 Samayam_Layout 1 10/30/2025 3:56 AM Page 1

SAMAYAM

epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 26 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 30 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



## రఫేల్‌లో రాష్ట్రపతి

రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన ద్రౌపదీ ముర్ము
రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్

3



## రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

పారదర్శకతకు పెద్దపీట వేసే యోచన
నిర్మాణ వ్యవహారాలపై ప్రజలు తెలుసుకునే అవకాశం
కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

3

# భారీ వర్షాలు

### తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వాన




## 5 రోజుల్లోగా నష్టం అంచనా

విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణే లక్ష్యం
మెరుగైన పారిశుధ్యంపై దృష్టి పెట్టండి
తాగునీరు కలుషితం కాకుండా చూడండి... నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
తుఫాన్ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు పరిహారం
తుఫాన్ అనంతర పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు
- రైలు పట్టాలపైకి భారీగా వరద
- పలు చోట్ల నిలిచిన 12 ఎక్స్‌ప్రెస్‌రైళ్లు
- 127 రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే
- ఏన్కూర్‌బ్రిడ్జి వద్ద కొట్టుకపోయిన డీసీఎం
- మొంథా నేపథ్యంలో డివిజనల్‌వార్ రూం



**అమరావతి:** మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఐదు రోజుల్లోగా పంట నష్టానికి సంబంధించిన పూర్తి నివేదిక ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది పంట నష్టం వివరాలను త్వరగా సేకరించేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి, వాటిని కాపాడేందుకు గల అవకాశాలపై రైతులకు తగు సూచనలు

మిగతా 2,5 లో

### మొంథా ఎఫెక్ట్

మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీ గా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివే శారు. ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురు స్తున్న వర్షానికి మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా రైళ్ల సర్వీ సులకు అంతరాయం ఏర్పడింది. మొంథా తుఫాను ప్రభావంతో పలు స్టేషన్లలో 12 రైళ్లు నిలిచి పోయాయి. మొంథా తుఫాను సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రభావిత జిల్లాల్లో విస్తృతంగా పర్యటించారు. ఏరియల్ సర్వే ద్వారా నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో ఆయన పర్యటన సందర్భంగా తన భారీ భద్రతను సైతం పక్కనపెట్టి సాధారణ వాహనంలో ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది.

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు

తుపాను బాధితులకు తక్షణ సాయం.. సమీక్షలో సీఎం కీలక ఆదేశాలు
భారీ పంట నష్టం.. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్న చంద్రబాబు
పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సీఎం

5



## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక

- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సీఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.

మిగతా 2 లో

## మంత్రి పదవి ఇస్తే.. 'మైత్రి'పై ప్రభావం!

అజారుద్దీన్‌ను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న ఎంఐఎం
మినిస్టర్ పోస్టు ఇస్తే జూబ్లీహిల్స్ లో మద్దతుపై అనుమానం
తమ ప్రభావం తగ్గుతుందేమోనని 'మజ్లిస్' భయం




05

## మరో 51మంది మావోల లొంగుబాటు

ఇప్పటి వరకు 986మంది మావోయిస్టుల అరెస్ట్



2



## స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు
ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు

.. వివరాలు 4లో

## గూఢచర్యానికి పాల్పడుతున్న వ్యక్తి

పసిగట్టి అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు

.. వివరాలు 4లో

## సీఎం, పీఎం సీటు ఖాళీగా లేదు

తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



**పట్నా:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం

మిగతా 4 లో



3

## బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బీజేపి
ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు

30-10-25 Samayam_Layout 1 10/30/2025 3:56 AM Page 2



# తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత

## వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు



**వరంగల్, అక్టోబర్ 29:** మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసి వేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా క్లలెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు. ఖమ్మం-మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు. 'మొంథా' తుపాను వాయుగుండంగా బలహీనపడింది. గడచిన 6 గంటలుగా ఇది 12 కి.మీ వేగంతో కదులుతోంది. భద్రాచలానికి 50 కి.మీ, ఖమ్మం జిల్లాకు 110 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. ఉత్తర వాయవ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడనుంది. దీని కారణంగా రాగల 12 గంటల్లో తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలు పడనున్నాయి. తెలంగాణలో ఒకట్రెండు ప్రాంతాలకు ఆకస్మిక వరద హెచ్చరికలను విశాఖ వాతావరణ కేంద్రం జారీ చేసింది. పలు ప్రాంతాల్లో 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.

### రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లు

తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్టాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్టాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ..



## ఏన్కూర్ బ్రిడ్జి వద్ద కొట్టుకుపోయిన డీసీఎం

**ఖమ్మం, అక్టోబర్ 29:** తుపాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో గల అంజనాజపురం నిమ్మవాగు బ్రిడ్జి పై నుండి నీళ్లు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాగా, పల్లిపాడు -ఏన్కూర్ మార్గ మధ్యలో ఉన్న బ్రిడ్జిపై పొంగిపొర్లుతున్న నీటి ప్రవాహం నుంచి డ్రైవర్ డీసీఎం వ్యాను దాటించే ప్రయత్నం చేశాడు. అయితే బ్రిడ్జి మధ్యలోకి రాగానే వాహనం ఆగిపోవడంతో స్థానికులు డీసీఎంను వదిలి ఒడ్డుకు రావాలని ఎంత చెప్పిన వినలేదు. దీంతో డీసీఎం నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ నీటిలో గల్లంతు అయ్యాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మొంథా నేపథ్యంలో డివిజనల్ వార్ రూమ్

### కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** 'మొంథా' తీవ్ర తుపాను నేపథ్యంలో సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఒడిశా, తెలుగు రాష్ట్రల్లో డివిజనల్ వార్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజన్లలో అవసరమైన సామగ్రి, యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై నివేదిక కోరారు. తీసుకోవాల్సిన మరిన్ని చర్యలపై దిశానిర్దేశర చేశారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రయాణికులకు అసౌకర్యాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర వేళల్లో సత్వరం స్పందించాలన్నారు.

## మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

### సిద్దిపేట, హన్మకొండ, ములుగులకు వర్తింపు

**హైదరాబాద్,అక్టోబర్29:** మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్‌డీఆర్‌ఎఫ్, ÷ర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

## మరో 51మంది మావోల లొంగుబాటు



**రాయ్‌పూర్, అక్టోబర్ 29:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్‌ఒఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య



**హైదరాబాద్, అక్టోబర్ 29:** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

### అప్రమత్తంగా ఉండాలని

## అధికారుల హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్ 29:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమ్జ్గ÷న్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువుల ను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## అప్రమత్తంగా ఉండండి

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి • అధికారులకు సీఎం ఆదేశం



**హైదరాబాద్, అక్టోబర్ 29:** మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తుండగా, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ
- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సీఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ



హైదరాబాద్, అక్టోబర్ 29: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని



ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

30-10-25 Samayam_Layout 1 10/30/2025 3:56 AM Page 3



# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

- కేబినేట్ నిర్ణయంపై కిషన్ రెడ్డి హర్షం



**హైదరాబాద్, అక్టోబర్ 29:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

# అవసరమైతే తప్ప బయటకు రావద్దు



- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు
- పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి
- అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, అక్టోబర్ 29:** భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

# కారు లేకుంటే పిల్లను ఇవ్వలేని పరిస్థితి

- కారు కొనద్దని ఎవరికైనా చెప్పగలమా
- టన్నెల్ ప్రాజెక్ట్‌పై డికె శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్య
- దాంతో సమస్య పరిష్కారం కాదన్న బీజేపీ ఎంపీ తేజస్వి



**బెంగళూరు, అక్టోబర్ 29:** సొంతకారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వరంటూ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ప్రతిపాదించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ కాంగ్రెస్ నేత ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాటలను భాజపా ఎద్దేవా చేసింది. ఈ టన్నెల్ ప్రాజెక్టును రద్దు చేసి, మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ను విస్తరించాలని బీజేపీ ఎంపీ తేజస్వీసూర్య డీకేను కలిశారు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రజలు కార్లు కొనడం వెనక ఉన్న సామాజిక పరిస్థితి సూర్యకు అర్థం కాదని వ్యాఖ్యానించారు. మీరు సొంత వాహనంలో రాకుండా నేను ఆపగలనా? ప్రజలు వారి కుటుంబాలతో కలిసి సొంతవాహనాల్లో వెళ్లడానికే మొగ్గుచూపుతారు. వారిని కార్లు వాడొద్దని చెప్పగలమా? అంతగా అవసరం అనుకుంటే ప్రజా రవాణా వాడుకోమని తమ నియోజకవర్గ ప్రజలకు ఎంపీలు విజ్ఞప్తి చేసుకోవచ్చు. అయితే దానిని ఎంతమంది వింటారో చూడాలి. కారులేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచిస్తున్న పరిస్థితి ఉందని శివకుమార్ మీడియాతో మాట్లాడారు. దీనిపై తేజస్వి స్పందిస్తూ.. బెంగళూరు ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి టన్నెల్ రోడ్ ప్రాజెక్టును తీసుకువచ్చారని ఇంతకాలం నేను అపార్థం చేసుకున్నాను. కానీ ఇది ఒక సామాజిక సమస్యను తీర్చడానికి ఉద్దేశించిందని డిప్యూటీ సీఎం స్పష్టత ఇచ్చారు. నేను ఎంత తెలివితక్కువగా ఆలోచించాను' అని డీకే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఉపముఖ్యమంత్రితో భేటీ సందర్భంగా టన్నెల్ రోడ్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయాన్ని, ప్రజారవాణాకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రతిపాదనలు చేశానని వెల్లడించారు. అయితే వాటన్నింటిని ఆయన తిరస్కరించారని చెప్పారు. కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ఉద్దేశించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత కారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచించే పరిస్థితి ఉందని అన్నారు. దీనిపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే స్పందించారు. రోడ్ ప్రాజెక్టు ఒక సామాజిక సమస్య తీర్చడానికి ఉద్దేశించిన అంశమని ఇంతవరకూ తాను ఆలోచించనే లేదని కౌంటర్ ఇచ్చారు. టన్నెల్ ప్రాజెక్టు రాజధాని ట్రాఫిక్ కష్టాలను తీరుస్తుందని డీకే చెబుతుండగా, ఆ ప్రాజెక్టును రద్దు చేసి ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ కొన్ని ప్రతిపాదనలను తేజస్వి సూర్య డిప్యూటీ సీఎం ముందుంచారు. డీకేను స్వయంగా ఆయన కలిశారు. అయితే ప్రత్యామ్నాయం అడిగితే సొరంగ మార్గమే వద్దని తేజస్వి చెప్పినందున ఆయన సలహాతో ప్రాజెక్టును ఆపేయలేమని డీకే మీడియా ముందు స్పష్టం చేశారు. ప్రజలు కార్లు కొనడం వెనక సామాజిక పరిస్థితి తేజస్వికి అర్థం కాదన్నారు. ఇవాళ సొంతకారు లేని అబ్బాయిలకు ఆడపిల్లను ఇవ్వడానికి కూడా వెనుకంజ వేస్తున్న పరిస్థితి ఉందని డీకే అన్నారు. డీకే వ్యాఖ్యలపై అంతే వేగంగా తేజస్వి స్పందించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్య తీర్చడానికి రోడ్ ప్రాజెక్ట్ తీసుకువచ్చారని తాను ఇంతకాలం అనుకున్నానని, కానీ ఇది ఒక సామాజిక సమస్యని తీర్చేందుకు ఉద్దేశించినదని డీకే స్పష్టత ఇచ్చారని అన్నారు. తాను చాలా తెలివి తక్కువగా ఆలోచించానంటూ వ్యాఖ్యానించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్యలతో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే ఈ ఐటీ రాజధాని కష్టాలకు టన్నెల్ ప్రాజెక్ట్ ఒక మంచి పరిష్కారం అని డీకే ఎప్పటినుంచో చెప్తున్నారు. దానివల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజా రవాణా విషయంలో సరైన పరిష్కారం కాదని సూర్య వ్యతిరేకిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై కాంగ్రెస్ వ్యూహం

## డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు




**హైదరాబాద్, అక్టోబర్ 28:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ప్రతి డివిజన్ వారీగా మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉప ఎన్నికలో ప్రతి ఓటు కీలకమని భావించిన సీఎం, బలమైన మంత్రులను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో రహమత్‌నగర్ డివిజన్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను నియమించారు. బోరబండ డివిజన్ బాధ్యతలు సీతక్క, మల్లు రవికి అప్పగించారు. వెంగళ్‌రావునగర్ డివిజన్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సమన్వయం చేస్తారు. సోమాజిగూడ డివిజన్ పర్యవేక్షణ బాధ్యతలు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ వహించనున్నారు. షేక్‌పేట డివిజన్ బాధ్యతలు కొండా సురేఖ, వివేక్ తీసుకుంటారు. ఎర్రగడ్డ డివిజన్‌ను దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు చూసుకుంటారు. అలాగే యూసుఫ్‌గూడ డివిజన్ పర్యవేక్షణ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నంలకు అప్పగించారు. ఉప ఎన్నికలో సమన్వయం, ప్రచార వ్యూహం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రతి మంత్రి స్థాయిలో పర్యవేక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.




# రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

## పారదర్శకతకు పెద్దపీట వేసే యోచన

## నిర్మాణ వ్యవహారాలపై ప్రజలు తెలుసుకునే అవకాశం.. గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్ స్కానర్‌లను ప్రవేశపెట్టాలని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. దీంతో రోడ్ల న ఇర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచడానికి ఇవి ఉపయోగ పడతాయన్నారు. పౌరులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ప్రాజెక్టు కోసం పని చేసిన కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు, నిర్మాణానికి మంజూరుచేసిన బడ్జెట్, గడువు, నిర్వహణ వంటి కీలక వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. 'స్మార్ట్ రోడ్ల భద్రత' అనే అంశంపై దిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో ప్రసంగించిన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగా లేకపోతే అందరూ తననే నిందిస్తారని.. మొత్తం వ్యవస్థ చేసిన తప్పునకు తాను మాత్రమే ఎందుకు తిట్లు తినాలని, సోషల్ మీడియాలో ఆరోపణలపై ఎందుకు స్పందించాలని నితిన్ గడ్కరీ చమత్కరించారు. అందుకే రోడ్లకు సంబంధించిన సమాచారమంతా ప్రజలకు బహిర్గతం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడే రోడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడే అధికారులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్లపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల దానిని మంజూరు చేసిన మంత్రి ఎవరు, దాని నిర్మాణం కోసం పనిచేసిన కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు వారి ఫోన్ నంబర్లు, ఫొటోతో సహా అన్ని వివరాలు ప్రజలకు, విలేకరులకు అందుబాటులో ఉంటాయి. ఆయా రోడ్లపై ఏదైనా సమస్య వస్తే వారు నేరుగా ఆ అధికారులనే ప్రశ్నించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇది ప్రధానంగా ప్రజల్లో బాధ్యతను పెంచుతుందని, వివరాలు తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

# బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

## నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బిజెపి

## ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు

**పాట్నా, అక్టోబర్ 29:** నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారును నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. బిహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛఠ్ పూజ సందర్భంగా దిల్లీలోని యమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. బిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రజలు తమ సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధునిక నలంద విశ్వవిద్యాలయానికి కాంగ్రెస్ హయాంలోనే నాంది పడిందన్నారు. భవిష్యత్తులో అమెరికన్లు సైతం తమ ఉన్నత విద్య కోసం ఇక్కడి వస్తారని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ఆర్జేడీ నేత, 'మహాగఠ్‌బంధన్' సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు.. గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని విమర్శించారు. బయటి వ్యక్తుల నియంత్రణలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. అవినీతి, శాంతిభద్రతలపై రాజీలేని వైఖరిని అవలంబిస్తానని తెలిపారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఆయన వీధి రౌడీలా మాట్లాడారంటూ మండిపడింది. ప్రధానికి ఓటు వేసిన ప్రతి వ్యక్తిని ఆయన అవమానించారు. ఓటర్లను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. కాంగ్రెస్, రాహుల్ గాంధీ చొరబాటుదారులకు బహిరంగంగా అండగా నిలుస్తున్నారని దుయ్యబట్టింది.





సంపాదకీయం

# ఓటర్ల జాబితా సవరణలు అవసరమే!

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

# రఫేల్ యుయుద్ధ విమానంలో రాష్ట్రపతి విహారం

- రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్





**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్దాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ఫైటర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.


# సీఎం, పీఎం సీటు ఖాళీగా లేదు

## తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

## బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా



**పట్నా, అక్టోబర్ 29:** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.



# పాక్‌తో సంబంధాలు

## ఢిల్లీలో గూఢచారి అరెస్ట్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** గూఢచర్యానికి పాల్పడడమే గాకుండా నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతోన్న 59 ఏళ్ల వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. విదేశీ అణు శాస్త్రవేత్తలతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడి పేరు మహమ్మద్ అదిల్ హుస్సైనీగా గుర్తించారు.. ఇంకా రెండుమూడు మారుపేర్లతో విదేశాల్లోని అణుశాస్త్రవేత్తలను పలుమార్లు సంప్రదించినట్లు, పాక్ సహా పలు దేశాలకు పర్యటించినట్లు వెల్లడించాయి. అతడు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నాడని అధికారులు అనుమానిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా అతడి నుంచి అసలు, నకిలీ పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. దేశ భద్రతలో కీలకమైన సంస్థలకు సంబంధించిన ఐడీ కార్డులు కలిగిఉన్నట్లు గుర్తించారు. అతడి నెట్‌వర్క్ ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పుర్ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోందని, అక్కడ నకిలీ ఐడీలు, పాస్‌పోర్టులను తయారుచేస్తున్నారని తెలిపారు. రష్యా అణుశాస్త్రవేత్త నుంచి డిజైన్‌ను ఇరాన్ శాస్త్రవేత్తకు విక్రయించినట్లు దర్యాప్తులో భాగంగా అదిల్ వెల్లడించినట్లు సమాచారం. అలా వచ్చిన సొమ్మును దుబాయ్‌లో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. అదిల్‌తో పాటు అతడి సోదరుడు అక్తర్ సున్నితమైన సమాచారాన్ని విక్రయించి, నకిలీ పత్రాల ద్వారా పలు దేశాలకు చెందిన పాస్‌పోర్టులు పొందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అక్తర్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కేఫ్‌ను నడుపుతోన్న మరో అనుమాతుడిని అరెస్టు చేయగా.. నెట్‌వర్క్‌లో భాగమైన మిగిలినవారు పరారీలో ఉన్నారని పోలీసు అధికారి ప్రమోద్‌సింగ్ కుశ్వాహ్ మీడియాకు వెల్లడించారు. ఈ నెట్‌వర్క్ ద్వారా ఎంతమందికి నకిలీ పాస్‌పోర్టులు అందాయనే దిశగా పోలీసులు ఆరా తీస్తున్నారు.

# స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

## మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు • ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 29:** భారత టెలికమ్యూనికేషన్ రంగంలో ఒక కీలక మార్పు రాబోతోంది. ఇకపై కాల్ వచ్చే సమయంలో నంబర్‌తో పాటు కాలర్ పేరు కూడా కచ్చితంగా కనిపించేలా ట్రాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టే దిశగా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సేవను డీఫాల్ట్ ఫీచర్‌గా ప్రవేశ పెట్టాలని ట్రాయ్ అంగీకరించింది. అక్టోబర్ 28న విడుదలైన ఈ నిర్ణయం ప్రకారం ఇకపై కాల్ చేసిన వారి పేరు నంబర్‌తో పాటు రిసీవ్ చేసుకొనే వ్యక్తికి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సేవ అమలుకు సంబంధించిన చర్చలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. సేవ సాధ్యాసాధ్యాలపై సిఫార్సులు ఇవ్వాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం 2022 మార్చిలో ట్రాయ్‌ను సంప్రదించింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరిలో ట్రాయ్ తన తొలి సిఫార్సులను సమర్పించగా.. 2025 సెప్టెంబరులో ఆని పునఃపరిశీలన కోరింది. ఈ నేపథ్యంలో ట్రాయ్ తాజాగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ సూచనలను పరిగణనలోకి తీసుకుని కొన్ని కీలక మార్పులతో తన మునుపటి సిఫార్సులను పునరుద్ధరించింది. ఈ సేవ ప్రధానంగా మోసపూరిత, స్పామ్ కాల్స్‌ను అరికట్టడమే లక్ష్యంగా దశలవారీగా ప్రవేశపెట్టబడుతుంది. ఇది అన్ని వినియోగదారులకూ డీఫాల్ట్‌గా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, అవసరమైతే ఆప్షనల్‌గా డిసేబుల్ చేసుకునే అవకాశం ఉంటుంది. వినియోగదారుల పేర్లు ఐఆఅ ధృవీకరించిన వివరాల ఆధారంగా చూపిస్తాయి. లైసెన్సింగ్ నియమాల్లో కాలింగ్ లైన్ ఐడెంటిఫికేషన్ నిర్వచనాన్ని విస్తరించి.. కాలింగ్ నేమ్ ను కూడా చేర్చనున్నారు. గోప్యత రక్షణలో భాగంగా.. అఒఎఖీ ఎంచుకున్న వినియోగదారుల పేర్లు మాత్రం ప్రదర్శించబడవు. వ్యాపార వినియోగదారులు తమ ట్రేడ్ నేమ్ లేదా ట్రేడ్‌మార్క్‌ను కాలర్ ఐడెంటిటీగా చూపించుకునే వీలు ఉంటుంది. కానీ, అది ప్రభుత్వ ధృవీకరణ పక్రియకు లోబడి ఉంటుంది. అలాగే కొత్త మొబైల్ పరికరాల్లో ఫీచర్ తప్పనిసరిగా ఉండేలా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తో సమన్వయం చేయాలని ట్రాయ్ ప్రకటించింది. ఈ సేవను అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం మార్గదర్శకాలకు అనుగుణంగా సప్లిమెంటరీ సేవగా వర్గీకరించారు. ట్రాయ్ తాజా నిర్ణయం మేరకు టెలికాం ఆపరేటర్లకు ఒక వారంలో కనీసం ఒక సర్కిల్‌లో సేవ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత 60 రోజుల పైలట్ దశ పూర్తి చేసిన అనంతరం దేశవ్యాప్త రోల్‌అవుట్ జరగనుంది. ఈ కొత్త మార్పు ద్వారా కాల్ ట్రాన్స్‌పరెన్సీ పెరగడం, స్పామ్ లేదా మోసపూరిత కాల్స్‌ను సమర్థవంతంగా అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

30-10-25 Samayam_Layout 1 10/30/2025 3:56 AM Page 5



# ఐదు రోజుల్లోగా నష్టం అంచనా



మొదటి పేజీ తరువాయి

చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. బుధవారం ఉదయం మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి, పర్యటన అనంతరం సాయంత్రం సచివాలయంలోని ఆర్టీజీ కేంద్రంలో... తుఫాన్ వల్ల సంభవించిన నష్టంపైనా, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు సేకరించన సమాచారం వరకు పరిశీలిస్తే... రాష్ట్రంలోని 304 మండలాల్లోని 1,825 గ్రామాల్లో 87 వేల హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, ఇందులో 59 వేల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో వరి పంటతో పాటు, ప్రత్తి, మొక్కజొన్న, మినుము వంటి పంటలు నీట మునిగినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 78,796 మంది రైతులు నష్టపోయారని తెలిపారు. అలాగే 42 పశువులు చనిపోయినట్టు చెప్పారు. అయితే ఇది ప్రాథమికంగా ఉన్న అంచనాలు మాత్రమేనని.. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను చూస్తుంటే... తుఫాన్ ప్రభావం వల్ల జరిగిన నష్టం ఇంకా పెరిగేలా ఉందని అధికారులు వెల్లడించారు.

**యధావిధిగా ఆర్టీసీ సర్వీసులు**

సహాయక చర్యలు ఏ విధంగా కొనసాగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ తక్షణం జరగాలని స్పష్టం చేశారు. బుధవారం రాత్రి కల్లా విద్యుత్ సరఫరా చేయాలని, గురువారం నాటికి రహదారుల గుంతలు మరమ్మతు పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసులు యధావిధి కొనసాగించాలని సూచించారు. ఈ విషయాల్లో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మరమ్మతులకు గురైన ఫీడర్లను పునరుద్ధరిస్తున్నామని, కూలిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వివరణ ఇచ్చారు. మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిలిచిపోకుండా డ్రైనేజీలను పటిష్ట పరచాలన్నారు. పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని చెప్పారు. జలాశయాల సమర్ధ నీటి నిర్వహణకు జిల్లా కలెక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పునరావాస కేంద్రాల్లోని కుటుంబాలకు గురువారం నాటికి బియ్యం, నిత్యావసరాల పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా తాగు నీటి సరఫరాకు ఇబ్బంది రాకూడదని, తాగునీరు కలుషితం అయితే సహించేది లేదని, డయేరియా కేసులు నమోదు కాకుండా రూరల్ వాటర్ సప్లయ్ అధికారులు బాధ్యత వహించాలన్నారు.

**ప్రకాశం జిల్లాలో మెరుగైన చర్యలు చేపట్టాలి**

ఒంగోలు పట్టణంలో పలు కాలనీలు నీట మునగడంపై ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబుపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ఇటువంటి పరిస్థితి తలెత్తలేదని, భవిష్యత్‌లో పాలనా వైఫల్యం కనిపించకూడదని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాన్ రక్షణ చర్యలపై పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రతీ జిల్లాలోనూ తుఫాన్ల సమయంలో తలెత్తే పరిస్థితులను అధిగమించేలా ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోడ్లు, పునరావాస కేంద్రాలు, విద్యుత్-తాగునీటి సరఫరా వంటి విషయాల్లో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ప్రజాభిప్రాయం సేకరించి, లోపాలను సరిచేసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు ముగ్గురు మృతి చెందారని అధికారులు వెల్లడించగా, మృతుల కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తుఫాన్ తీరం దాటడంతో రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తుఫాన్ తీవ్ర స్థాయిలో లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారని, ప్రభుత్వం తీసుకున్న రక్షణ చర్యలపై ప్రజల నుంచి సానుకూల స్పందన, సంతృప్తి వ్యక్తమవుతోందని వెల్లడించారు.

**మొత్తం 1.16 లక్షల మందికి పునరావాసం**

రాష్ట్రంలో 1,209 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడంతో 1.16 లక్షల మందికి మొంథా తుఫాను సమయంలో ఆశ్రయం లభించింది. మొత్తం 249 మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాన్ ప్రభావం చూపింది. రాష్ట్రంలో 380 కి.మీ. పొడవున పంచాయతీరాజ్ రహదారులు, 14 బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతినగా రూ.4.86 కోట్ల నష్టం వాటిల్లింది. 2,294 కి.మీ. పొడవున ఆర్ అండ్ బీ రహదారులు దెబ్బతిని రూ.1,424 కోట్ల నష్టం సంభవించింది. రూరల్ వాటర్ సప్లయ్‌కు సంబంధించి రూ.36 కోట్లు, ఇరిగేషన్ పనుల్లో రూ.16.45 కోట్ల వరకు నష్టం జరిగింది. సురక్షిత ప్రాంతాలకు 3,175 మంది గర్భిణీలను తరలించారు. 2,130 మెడికల్ క్యాంపుల నిర్వహించారు. 297 రహదారులపై వరద నీరు పొంగి ప్రవహిస్తుండగా, వాటిని దారి మళ్లించేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 380 చెట్లు రహదారులపై విరిగిపడగా, అన్నింటినీ తొలిగించారు. మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు

అమరావతి : మొంథా తుపాను సృష్టించిన బీభత్సం నుంచి ప్రజలను, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. పంట నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలతో ఐదు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది వేగంగా నష్టాన్ని అంచనా వేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, తుపాను కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు ప్రకటించారు. బుధవారం ఉదయం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి, సాయంత్రం సచివాలయంలోని ఆర్టీజీ కేంద్రంలో ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక, పునరుద్ధరణ చర్యలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**భారీగా పంట నష్టం.. ప్రాథమిక అంచనాలు వెల్లడి**

సమావేశంలో అధికారులు తుపాను వల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 304 మండలాల్లోని 1,825 గ్రామాల్లో సుమారు 87 వేల హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని తెలిపారు. ఇందులో 59 వేల హెక్టార్లకు పైగా వరి పంట నీట మునిగిందని, ప్రత్తి, మొక్కజొన్న, మినుము వంటి ఇతర పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 78,796 మంది రైతులు నష్టపోయారని, 42 పశువులు కూడా మృత్యువాత పడ్డాయని వివరించారు. అయితే ఇది కేవలం ప్రాథమిక అంచనా మాత్రమేనని, క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టం ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, వ్యవసాయ శాస్త్రవేత్తలు వెంటనే దెబ్బతిన్న పొలాలను సందర్శించి, పంటలను కాపాడుకునే మార్గాలపై రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని నిర్దేశించారు.

**ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి.. కలెక్టర్‌పై అసహనం**

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని, ఎక్కడా నీరు నిలిచిపోకుండా డ్రైనేజీలను శుభ్రపరచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రతి కుటుంబానికి గురువారం నాటికల్లా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా రూరల్ వాటర్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఒంగోలు పట్టణంలోని పలు కాలనీలు నీట మునగడంపై ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు పనితీరుపై ముఖ్యమంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పాలనా వైఫల్యాలు పునరావృతం కావొద్దని, విపత్తుల నిర్వహణలో పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ప్రతి జిల్లా ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.

**భారీ ఎత్తున సహాయక చర్యలు**

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని 249 మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లోని దాదాపు 18 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యగా 1,209 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, 1.16 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. తుపాను కారణంగా రాష్ట్రంలో 380 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రహదారులు, 14 వంతెనలు, కల్వర్టులు దెబ్బతినడంతో రూ. 4.86 కోట్ల నష్టం వాటిల్లింది. అలాగే 2,294 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్లకు రూ. 1,424 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా. గ్రామీణ నీటి సరఫరా విభాగానికి రూ. 36 కోట్లు, జలవనరుల శాఖకు రూ. 16.45 కోట్ల నష్టం జరిగింది. సహాయక చర్యల్లో భాగంగా 3,175 మంది గర్భిణీలను ఆసుపత్రులకు తరలించగా, 2,130 వైద్య శిబిరాలు నిర్వహించారు. రహదారులపై విరిగిపడిన 380 చెట్లను తొలగించి రవాణాకు అంతరాయం లేకుండా చేశారు. తుపాను తీరం దాటడంతో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, ప్రభుత్వ చర్యలపై ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

## తుఫాన్‌లకు ముందే పేర్ల జాబితా సిద్ధం

### మొంథా పేరును సూచించిన థాయిలాండ్

**అమరావతి :** మొంథా.. తుఫాను కారణంగా ఏపీ అతలాకుతలం అవుతోంది. ఇప్పటికే తీరం దాటిన తుఫాను క్రమంగా బలహీనపడుతోంది. తాజా తుఫానుకు థాయ్‌లాండ్ దేశం మొంథా అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో జనించే తుఫాన్లకు మొత్తం 13 దేశాలు పేర్లు పెడుతుంటాయి. ఇందుకోసం ముందస్తుగానే పేర్లతో కూడిన జాబితాను రెడీ చేశాయి. తుఫాన్లు, వాటి ప్రభావాలు, జరిగిన నష్టం తదితర విషయాలను పక్కాగా ముదింపు వేసి, సమాచారం సేకరించి పెట్టుకునేందుకు వీలుగా శాస్త్రవేత్తలు తుఫాన్లకు పేర్లు పెట్టే సంప్రదాయానికి తెరతీశారు. అయితే, తుఫాను తీవ్రతకు, దానికి పెట్టే పేరుకు ఎలాంటి సంబంధం ఉండదు. కేవలం వాటిని ఓ క్రమపద్ధతిలో గుర్తించి, అవసరమైన సమయాల్లో అలర్టులు జారీ చేసేందుకు వీలుగా పేర్లను కేటాయిస్తారు. తుఫాన్లకు పేర్లు నిర్ణయించే పక్రియను భారత వాతావరణ శాఖ పర్యవేక్షిస్తుంది. తుఫాన్లకు పెట్టాల్సిన పేర్లను ఆయా దేశాలు ముందుగానే నిర్ణయిస్తాయి. వీటితో కూడిన జాబితా ఎల్లప్పుడూ రెడీగానే ఉంటుంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్‌లాండ్.. ఇలా హిందూమహా సముద్ర ప్రాంతంలోని 13 దేశాలు ఈ పేర్లను నిర్ణయిస్తాయి. లిస్టులోని పేర్లను క్రమపద్ధతిలో తుఫాన్లకు కేటాయిస్తారు. బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో వాయుగుండం మొదలై గాలుల వేగం గంటకు 62 కిలోమీటర్లకు చేరినప్పుడు భారత వాతావరణ శాఖ.. జాబితాలోని తదుపరి పేరును ముందుగా అనుకున్న ప్రకారం కేటాయిస్తుంది. ఆ తరువాత వచ్చే తుఫానుకు లిస్టులోని తరువాతి పేరును ప్రకటిస్తారు. ఇక తుఫాన్ పేర్ల లిస్టు ప్రకారం, ఉత్తర హిందూ మహాసముద్ర ప్రాంతంలో (బంగాళాఖాతం, అరేబియా సముద్రం) భవిష్యత్తులో వచ్చే తుఫానుకు సెన్యార్ అని పేరు పెడతారు. ఈ పేరును యూఏఈ నిర్ణయించింది. ఒకసారి వాడిన పేరును మరోసారి వినియోగించరు. మొంథా తుఫాను బంగాళాఖాతంలో మొదలైంది. తొలుత అల్పపీడనంగా మొదలై, క్రమంగా బలం పుంజుకుని తీవ్ర తుఫానుగా మారింది. ఏపీ తీరంవైపు దూసుకొస్తుందని, 28న తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ ముందే ప్రకటించింది. ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రమాద తీవ్రతను బట్టి హెచ్చరికలను జారీ చేసింది.

## మరో 51మంది మావోల లొంగుబాటు

**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు.

స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్ఒఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్‌పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## కూలిన బ్రహ్మంగారి ఇల్లు

**బ్రహ్మంగారిమఠం :** భారీ వర్షాలకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం మంగళవారం రాత్రి కుప్పకూలింది. కడప జిల్లా కందిమల్లయ్యపల్లె గ్రామంలో ఉన్న ఆయన ఇల్లు దక్షిణ వైపు గోడ కూలిపోయింది. 1979, 1982లో ముగ్గురు యాత్రికులు పాత ఇంటి స్థానంలో గదులు, వరండాను రాతి కట్టడంతో నిర్మించారు. గోడ కూలిపోవడానికి మఠం అధికారుల నిర్లక్ష్యమే కారణమని యాత్రికులు విమర్శిస్తున్నారు. టోకెన్ రూపంలో యాత్రికుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప కనీసం మరమ్మతులు కూడా చేయించకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# మంత్రి పదవి ఇస్తే.. 'మైత్రి'పై ప్రభావం!

### అజారుద్దీన్ ను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న ఎంఐఎం

### మినిస్టర్ పోస్టు ఇస్తే జూబ్లీహిల్స్ లో మద్దతుపై అనుమానం

### తమ ప్రభావం తగ్గుతుందేమోనని 'మజ్లిస్' భయం

**హైదరాబాద్, అక్టోబర్ 29:** జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో అనేక ప్రశ్నలను, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ మధ్య ఉన్న తెరవెనుక సంబంధాలపై తీవ్ర చర్చను రేకెత్తిస్తున్నది. మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ అభ్యర్థిత్వం మొదలుకుని, నవీన్ యాదవ్ ఎంపిక వరకు మజ్లిస్ పార్టీ చూపిన ప్రభావం... ఇప్పుడు అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కితే మజ్లిస్ వైఖరి ఎలా ఉంటుందనే రాజకీయ సందేహానికి దారితీసింది.

**అజారుద్దీన్ పై వ్యతిరేకత - నవీన్ యాదవ్ కు మద్దతు**

వాస్తవానికి, కాంగ్రెస్ పార్టీ జూబ్లీ హిల్స్ ఉపఎన్నికకు అజారుద్దీన్‌ను అభ్యర్థిగా అనుకున్నప్పటికీ, మజ్లిస్ పార్టీ మొదటి నుంచీ ఆయన అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. దీని ఫలితంగానే, గతంలో మజ్లిస్ తరపున పోటీ చేసి, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన నవీన్ యాదవ్ ను కాంగ్రెస్ బరిలో నిలిపింది. నవీన్ యాదవ్ ఎంపిక మజ్లిస్ సూచన మేరకే జరిగిందన్నది రాజకీయ వర్గాల నమ్మకం. మజ్లిస్ ఒక దశలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు కూడా తెలిపింది. ఇదంతా, మజ్లిస్ తన 'పాత బస్తీ' ఆవల ఉన్న కీలక నియోజకవర్గాల్లో కూడా తన రాజకీయ పట్టును కొనసాగించాలనే వ్యూహంలో భాగమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

**మంత్రి పదవిపై మజ్లిస్ వైఖరి: రాజకీయ సందేహం**

అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కితే, జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చిన మజ్లిస్ పార్టీ సహకరిస్తుందా, లేదా? అనే అనుమానం వ్యక్తమవుతున్నది. అజారుద్దీన్‌ను వ్యతిరేకించి, ఆయన స్థానంలో వచ్చిన నవీన్ యాదవ్‌కు మద్దతివ్వడం ద్వారా మజ్లిస్ తన పట్టును నిరూపించుకుంది. ఇప్పుడు అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం మజ్లిస్ రాజకీయ ఆధిపత్యాన్ని సవాలు చేయడమే అవుతుంది. అందుకే, మజ్లిస్ నాయకత్వం దీనిని అంత సులభంగా ఆమోదించే అవకాశం లేదు. మజ్లిస్, మంత్రివర్గంలో ముస్లిం ముఖాన్ని తామే నిర్ణయించాలనే పరోక్ష సందేశాన్ని ఇచ్చే అవకాశం ఉంది. మరోవైపు మజ్లిస్-కాంగ్రెస్ మధ్య ఏదైనా లోపాయికారి ఒప్పందం ఉంటే, ఆ ఒప్పందంలో అజారుద్దీన్ పాత్రపై స్పష్టత లేకపోవచ్చు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కితే, మజ్లిస్ తన వైఖరిపై పునరాలోచించి, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది.

**ముస్లిం మత పెద్దల నుంచి కూడా నిరసన స్వరం**

మజ్లిస్ నాయకత్వంపై స్థానిక ముస్లిం మత పెద్దలు, మేధావుల నుంచి వస్తున్న విమర్శలు తీవ్రతరం అయ్యాయి. "ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి స్వంత ప్రయోజనాల కోసం మద్దతు ఇస్తున్నారంటూ" ముస్లింలు మజ్లిస్‌పై ఆగ్రహంగా ఉన్నారు. మజ్లిస్ మద్దతు కారణంగా ముస్లింలకు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఏ ప్రయోజనాలు దక్కాయో చెప్పాలంటూ నాయకులను ప్రశ్నిస్తున్నారు. ఈ విమర్శలు, మజ్లిస్ ముస్లింల ఏకైక ప్రతినిధి అనే వాదనను సవాలు చేస్తున్నాయి. ఒకవేళ అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కితే, అది మజ్లిస్ రాజకీయ పెత్తనాన్ని ప్రశ్నించే వారికి కొత్త బలాన్ని ఇచ్చినట్లవుతుంది.

**'దొంగ ఓట్లు' ఆరోపణలు: రాజకీయ దుమారం**

పాత బస్తీలో మజ్లిస్ ఎన్నికల నిర్వహణ శైలిపై వస్తున్న 'దొంగ ఓట్లు, రిగ్గింగ్' ఆరోపణలు రాజకీయాల్లో మరింత దుమారం రేపుతున్నాయి. బయటి నుండి మహిళలను తీసుకువచ్చి, ఒక్కొక్కరికి డబ్బులు పంపిణీ చేసి, ఒక నియోజకవర్గంలో ఓటు వేసిన తరువాత, చుక్కను తుడిపి వేసి వేరొక నియోజకవర్గంలో ఓటు వేయిస్తారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. గతంలో రాష్ట్ర సీఈఓ వికాస్ రాజ్ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించినప్పుడు, బూత్ ఏజెంట్లే ఓటరుకు బదులు ఓటు వేసినట్లు గుర్తించినప్పటికీ, స్థానిక ఎన్నికల అధికారి దీనిని 'మేనేజ్' చేశారనే ఆరోపణలు ఎన్నికల పారదర్శకతపై తీవ్ర సందేహాలకు తావిస్తున్నాయి. మజ్లిస్ కేవలం దొంగ ఓట్లతో, రిగ్గింగ్‌తో గెలుస్తోందని, ఇతర ముస్లిం నాయకులను ఎదగనివ్వడం లేదనే విమర్శలు ఇతర రాజకీయ పార్టీల నుంచి వినిపిస్తున్నాయి.

**మార్పు వైపు చూపు?**

గత అసెంబ్లీ ఎన్నికల్లో యాకుత్‌పురాలో 1500 ఓట్ల తేడాతో మజ్లిస్ అభ్యర్థి గెలవడం, ముస్లిం ప్రజలు కూడా మజ్లిస్ పార్టీ పెత్తనంపై ప్రశ్నించడం... ఈ పరిణామాలు ఆ పార్టీకి గడ్డు రోజులు ఎదురవుతున్నాయనే సంకేతాలను ఇస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఓటర్లు బి.ఆర్.ఎస్. వైపు మొగ్గు చూపుతారా, లేదా కాంగ్రెస్ వైపు నిలుస్తారా అనేది నవంబర్ 14 తర్వాత స్పష్టమవుతుంది. అయితే, ఈ ఉపఎన్నిక ఫలితం మరియు అజారుద్దీన్ మంత్రి పదవి అంశం మజ్లిస్ పార్టీపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావం చూపి, పాత బస్తీ రాజకీయాల్లో మార్పునకు కారణమవుతాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



29-10-25 Samayam_Layout 1 10/29/2025 10:01 PM Page 6



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి,ఐపీఎస్**



**వికారాబాద్, అక్టోబర్29(సమయం న్యూస్) :** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరియు వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి ఈ రోజు క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు.

పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశాలు:జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ అధికారులు వెంటనే తమతమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు మరియు నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు మరియు గ్రామాల పెద్దలతో కలసి సమన్వయంతో పని చేయాలని కోరారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది మరియు అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ తెలిపారు.

జిల్లా ప్రజలకు ముఖ్య సూచనలు:అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు కొన్ని కీలకమైన సూచనలు చేశారు:ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దు. సంయమనం పాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి. పాతబడిన ఇండ్లు మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ కూడా ఉండవద్దు. ప్రమాదాలు జరగకుండా తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలి.

వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే ఆయా పోలీస్ స్టేషన్స్ అధికారులకు గాని, డైల్ 100 కి గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు గాని కాల్ చేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే టిఆర్ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పరిగి నూతన ఎంపీడీవో హరిప్రియ రెడ్డి



**పరిగి మున్సిపాలిటీ(మం) అక్టోబర్ 29(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పరిగి మండల నూతన ఎంపీడీవో గా హరిప్రియ రెడ్డి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని పరిగి నూతన ఎంపీడీవో హరిప్రియ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే టిఆర్ఆర్ హరిప్రియ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, పరిగి మండల అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

# తుఫాన్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వరంగల్ అక్టోబర్ 29. (సమయం న్యూస్) :** అధికారులు,కాంగ్రెస్ నేతలు ప్రజలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే నాయిని విజ్ఞప్తిమొంథా తుఫాన్ ప్రభావం కారణంగా హనుమకొండ నగరంలో వరద పరిస్థితి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలినగరంలో చాలా చోట్ల వరద ప్రవాహం కన్పిస్తుంది..టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి ఎప్పటికప్పుడూ సమాచారం ఇవ్వండి..కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నాయిని పిలుపు టోల్ ఫ్రీ నెంబర్స్ :1800 4251115 ,,18004251980

# డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం.

- కాంటాక్ట్ నంబర్ 0850 6281182
- నవంబర్ 03వ తేదీ 11:00,, 12:00 వరకు



**నారాయణపేట జిల్లా, అక్టోబర్,29(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం నవంబర్ 3వ తేదీన ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ స్వయంగా ప్రజల ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు. జిల్లా ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీ తో పంచుకోవడానికి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. తేదీ: 03-11-2025

సమయం: ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు ఫోన్ నంబర్: 0850 6281182 ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు.

# ట్రాఫిక్ జాంను నివారించడానికి ప్రత్యామ్నాయ రోడ్డును వెంటనే ఏర్పాటు చేయాలి కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ గారూ





**కుత్బుల్లాపూర్ సమయం న్యూస్ అక్టోబర్ 29 :**చింతల్లోని మెయిన్ రోడ్ పాత గ్రీన్ హోటల్ భవనం నుండి ఎల్లమ్మ గుడి, సహారా హోటల్ మీదుగా అంబేద్కర్ నగర్ వైపు వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్ జామై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, సుమారు రెండు లక్షల మంది ప్రజలు, రోజు ఇటువైపు నుండి ప్రయాణిస్తుంటారు,ఈ యొక్క ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు,అంబులెన్స్ కూడా ఇటునుంచి పోలేని పరిస్థితి నెలకొన్నదన్నారు,కావున ఈ ఒక్క రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మరొక రోడ్డును ఏర్పాటు చేయాల్సిన ఆవశక్యత ఎంతైనా ఉందని, కావున వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ను మున్సిపల్ ఆఫీసులో కోరిన,రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు,శ్రీ కె.యం.ప్రతాప్ గారు.అలాగే విమానపురి కాలనీలో, సెల్ టవర్ ఏర్పాటను నిలిపివేయాలని కాలనీవాసులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు,శ్రీ కె.యం.ప్రతాప్ గారిని కోరగా, ఆయన వెంటనే స్పందించి వారితో కలిసి కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ను మున్సిపల్ ఆఫీసులో కలిసి పరిస్థితిని వివరించారు, కాలనీవాసులు సెల్ టవర్ వల్ల తమ ఆరోగ్యాలు పాడవుతాయని తెలుపుతున్నారన్నారు,ఇంకనూ సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తున్న భవనానికి ఫైర్ ఎన్.ఓ.సి. గాని,అక్యూపేన్సీ గాని లేదన్నారు.కావున కాలనీవాసులతో చర్చించకుండా, వారి అంగీకారం తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని ప్రతాప్ గారు కోరారు.ఈ కార్యక్రమంలో విమాన పురి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చింతల్లోని మెయిన్ రోడ్ పాత గ్రీన్ హోటల్ భవనం నుండి ఎల్లమ్మ గుడి, సహారా హోటల్ మీదుగా అంబేద్కర్ నగర్ వైపు వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్ జామై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, సుమారు రెండు లక్షల మంది ప్రజలు రోజు ఇటువైపు నుండి ప్రయాణిస్తుంటారు,ఈ యొక్క ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు,అంబులెన్స్ కూడా ఇటునుంచి పోలేని పరిస్థితి నెలకొన్నదన్నారు కావున ఈ ఒక్క రోడ్డుకు ప్రత్యామ్నాయంగా మరొక రోడ్డును ఏర్పాటు చేయాల్సిన ఆవశక్యత ఎంతైనా ఉందని, కావున వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ను మున్సిపల్ ఆఫీసులో కోరిన,రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు,శ్రీ కె.యం.ప్రతాప్ గారు.అలాగే విమానపురి కాలనీలో సెల్ టవర్ ఏర్పాటను నిలిపివేయాలని కాలనీవాసులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు,శ్రీ కె.యం.ప్రతాప్ గారిని కోరగా ఆయన వెంటనే స్పందించి వారితో కలిసి కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్ను మున్సిపల్ ఆఫీసులో కలిసి పరిస్థితిని వివరించారు, కాలనీవాసులు సెల్ టవర్ వల్ల తమ ఆరోగ్యాలు పాడవుతాయని తెలుపుతున్నారన్నారు,ఇంకనూ సెల్ టవర్ ను ఏర్పాటు చేస్తున్న భవనానికి ఫైర్ ఎన్.ఓ.సి. గాని,అక్యూపేన్సీ గాని లేదన్నారు.కావున కాలనీవాసులతో చర్చించకుండా, వారి అంగీకారం తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను వెంటనే తొలగించాలని ప్రతాప్ గారు కోరారు. ఈ కార్యక్రమంలో విమాన పురి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాం

**బిజెపి సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ..**





**శేరిలింగంపల్లి అక్టోబర్ 29 సమయం న్యూస్ ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని బిజెపి సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ తెలిపారు. రాజేంద్రనగర్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో ప్రచారం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుపొందుతాడని భీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీకి ఒక ఎజెండా ఉన్నదని దానికంటే ఒదానికంటే ఒకే సిద్ధాంతంతో పార్టీని బలోపేతం చేస్తూ దేశ అభివృద్ధి కోసం బిజెపి సీనియర్ నేతలు కార్యకర్తలు అభిమానులు కృషి చేస్తున్నారని సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ పేర్కొన్నారు, ప్రస్తుత టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల పైన పెను భారం మోపి అధిక ధరలు, నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వడం లేదని, భారత ప్రధానమంత్రి మోడీజీ అర్హులైన పేదల కోసం యువజన పథకాలను ప్రవేశపెట్టాడని తెలిపారు, ఆనాటి నుండి నేటి వరకు ఒకే ఎజెండా ఒకే పనితీరుతో భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతుందని దీనికోసం ప్రత్యేకమైన శ్రద్ధతో అభ్యర్థుల గెలుపు కోసం శాశక్తుల కృషి చేస్తున్నామన్నారు, ఎండ. వానను సైతం లెక్కచేయకుండా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ ప్రచారంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, అక్టోబర్ 29:( సమయం న్యూస్ ) :** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘూట్, గణేష్ నిమజ్జన ఘూట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

29-10-25 Samayam_Layout 1 10/29/2025 10:01 PM Page 7



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ వ్యవస్థలో ఆటంకాలు తొలగించండి.
- సింగూర్ డ్యాం మరమ్మత్తు సమయంలో ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రత్యేక ప్రణాళిక.
- త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- పటాన్ చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక.
- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



**పటాన్ చెరు, అక్టోబర్ 29(సమయం న్యూస్):**పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.పటాన్ చేరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరిత గతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్చెరు సాకి చెరువు, రామ చంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని..ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ ను ఆదేశించారు. పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జీఎంఆర్ కు తెలిపారు. డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం, నందిగామ, గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, కానుకుంట, కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, నల్లవల్లి, రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు, కార్యదర్శులతో చర్చించారు. గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సి ఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు. గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నూతన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు కేటాయిస్తానని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, కొల్లూరు, తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6 కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో విలీనమైన గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో లసత్వం వహించవద్దని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

# అడ్డువచ్చిన శక్తులను ఢీకొట్టే శక్తి బిజెపికే ఉంది

- అదే మహిళా శక్తితో సాధ్యం...
- జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిని గెలిపించి తీరుతా...!





**శేరిలింగంపల్లి అక్టోబర్ 29 సమయం న్యూస్. కే.బి.రాజు.** అడ్డు వచ్చిన శక్తులను ఢీ కొట్టి జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి లంకాల దీపక్ ను గెలిపించే శక్తి మహిళాలాలకే సాధ్యమవుతుందని రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకురాలు కొత్తపల్లి పద్మ ధీమా వ్యక్తం చేశారు, బిజెపి రాష్ట్ర నాయకులు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ అభ్యర్థిని గెలిపించే వరకు ప్రతి కాలనీలను పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే మా లక్ష్యంగా, గెలుపొందే బిజెపి అభ్యర్థి లంకల దీపక్ దృష్టికి తీసుకువస్తామని కొత్తపల్లి పద్మ పేర్కొన్నారు, టిఆర్ఎస్ కాంగ్రెస్ ఇతర పార్టీలు బిజెపి పార్టీపై విరోచితమైన ఆరోపణలు చేసిన వాటిని ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు, ఇదేవిధంగా సర్పంచ్ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో సైతం బీజా బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపొందడం ఖాయమన్నారు, అనాలోచితమైన ఆలోచనలో పడ్డ కేటీఆర్ మైండ్ ఎఫెక్ట్ అయిందని దుయ్యబట్టారు, పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని తండ్రి కొడుకు చెల్లెలు మామ తెలంగాణలో ఉన్న భూములను కేక్ ముక్కలాగా భాగాలు పంచుకున్నారని దుయ్యబట్టారు, జొన్న రొట్టె తినడానికి పిండి లేని కెసిఆర్ ఈనాడు సొంత భూములు కొని సోనా బియ్యం ఎలా పండిస్తున్నాడని ఆమె ప్రశ్నించారు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేసి, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు, అదేవిధంగా జూబ్లీహిల్స్ ప్రజలు ప్రస్తుత ఎన్నికలలో లాంటి భయం లేకుండా తమ ఓటును బిజెపికే వేసి కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేసుకోవాలని ఆమె కోరారు, మోడీ ప్రభుత్వంలో నిరుపేదలు పేదలుగా ఉండకూడదని మోడీజీ ఎన్నో పథకాలను మంజూరు చేశారని వాటిని సద్వినియోగపరచుకోవడం మన వంతు బాధ్యతగా స్వీకరించాలన్నారు, సమస్యలతో తల్లడిల్లుతున్న జూబ్లీహిల్స్ ను మన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ ముందుకు వస్తున్నాడన్నారు, అలాంటి వారిని గెలిపించడం మన బాధ్యతగా భావించాలని బిజెపి సీనియర్ నేత కొత్తపల్లి పద్మ జూబ్లీహిల్స్ ప్రజలను విజ్ఞప్తి చేశారు, వాడవాడల్లో బిజెపి పార్టీ నినాదాలతో ఓటర్లను ఆకట్టుకుంటున్న కొత్తపల్లి పద్మను ప్రచారాన్ని చూసి విపక్ష పార్టీలు ఓర్వలేక పోతున్నాయని ఆరోపించారు, ఓటు ఏ విధంగా ముసలి వాళ్లు వేయాలో అన్ని వివరాలను పద్మ వృద్ధులకు ప్రచారంలోనే సూచనలు ఇచ్చారు, ఇలాంటి బృహత్తరమైన కార్యాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలన్నారు, రాబోయే కార్పొరేట్ ఎన్నికలలో కూడా కార్పొరేటర్లు బిజెపి అభ్యర్థులే గెలుపొందుతారని పేర్కొన్నారు, దీంతో జూబ్లీహిల్స్ ప్రజలలో ఆనందం నింపారు, కేంద్ర ప్రభుత్వం ఉన్నంతవరకు జూబ్లీహిల్స్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవని పద్మ స్పష్టం చేశారు, రోజు రోజుకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని రాజేంద్రనగర్, షేక్పేట్,బోరబండ, సంబంధిత డివిజన్లలో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారాన్ని ముమ్మారం చేశారు, అలాగే రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే గా మారబోయిన రవికుమార్ యాదవ్ 100% గెలుపు ఖాయమని ఆమె స్పష్టం చేశారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలలో ఆయన మాట్లాడే టాక్ ప్రజలకు వినపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా సీనియర్ నాయకురాళ్లు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## వరంగల్ ఈరోజు కురుస్తున్న భారీ వర్షాలకు జలమయమైన 33 వ డివిజన్ పెరుకవాడ.



**వరంగల్ అక్టోబర్ 29. (సమయం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల్లో భాగంగా నేడు వరంగల్ లో మహానగరంలో కురుస్తున్న భారీ వర్షానికి పూర్తిగా జలమయమైన నగరం అందులో ముఖ్యంగా 33 వ డివిజన్ పేరుక వాడ అండర్ బ్రిడ్జి రోడ్ ఏకశిలా నగర్ శివనగర్ కిలా వరంగల్ పూర్తిగా జరమయంగా మారిపోయాయి ఇబ్బంది పడుతున్న ప్రజలు. హెల్ప్ లైన్ నెంబర్లను వరంగల్ కార్పొరేషన్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంచారు వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ హెల్ప్ లైన్ నెంబర్స్. 18004253424. 9154225936.-18004251115.వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హెల్ప్ లైన్. 1800251980..9701999676-విద్యుత్ అధికారుల హెల్ప్ లైన్..18004250028.. అప్రమత్తమైన అధికార యంత్రాంగం లోతట్టు ప్రాంతాల ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు చేస్తున్న కార్పొరేషన్ మరియు జిల్లా కలెక్టర్ ఈ వర్షాల పడుతున్న సమయంలో ఇలాంటి తీగలను వైరల్ లాంటివి తెగిన అలాంటి సమాచారాన్ని వెంటనే తెలియజేయాలని విద్యుత్ అధికారులు తెలిపారు అలాగే ప్రజలు కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం హెచ్చరించింది వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు వరంగల్ మహా నగర మున్సిపల్ కమిషనర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- జిన్నారం, ఊట్ల గ్రామంలో వరి ధాన్యం
- కొనుగోలు కేంద్రాల ప్రారంవాస్తవంలో జిన్నారం మాజీ ఎం పి పి రవీందర్ గౌడ్



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 29(సమయం న్యూస్) :**రైతులు దళారులను నమ్మే మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధన్యాన్ని విక్రయించాలని జిన్నారం మండలం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు.జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నారం, ఊట్ల గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం సతీష్ , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎంపీపీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తోందని తెలిపారు.రైతుల ప్రయోజనార్థం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. రైతులు తప్పనిసరిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. దళారులను ఆశ్రయిస్తే నష్టపోతారని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిన్నారం వైస్ ఎంపీపీ గంగు రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఉపాధ్యక్షులు కలాలీ రాజు గౌడ్, ఊట్ల మాజీ సర్పంచ్ శివరాజు, ఉప సర్పంచ్ జింకల రవి, వీరభద్రస్వామి ఆలయ డైరెక్టర్ పూజారి కృష్ణ, మహేందర్ రెడ్డి, జాంగిరీ రెడ్డి, మోత్త కృష్ణ, పట్నం శ్రీనివాస్, నాగరాజు, పల్నాటి భాస్కర్, నరేందర్, మహేష్, గంగు రాజు, సీతారాం, శంకరయ్య, శ్రీనివాస్, వెంకటేష్, వీరందర్, నర్సిమా, దుర్గేష్, ప్రవీణ్, బాలేష్, కృష్ణమూర్తి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఐకెపి సెంటర్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇండ్ల యొక్క ఇల్లులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

-మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్






**మద్దూరు మున్సిపాలిటీ(మం)అక్టోబర్,29(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీలోని మద్దూరు,రేణివాట్ల వార్డులో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల యొక్క లబ్ధిదారులకు త్వరితగతిన మీ యొక్క ఇల్లులను పూర్తి చేసుకోగలరని, అలాగే మంజూరుకు ముందుగా కొందరు బేస్మెంట్లను నిర్మించుకున్న వారికి వాటిని తొలగించి త్వరగా ఇందిరమ్మ ఇండ్లను కట్టుకోగలరని వారికి మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అశోక్, యాసిన్ ,శంకర్,మాజీ ఎంపీపీ కొనే సంజీవ్, మాల పెద్ద కనకప్ప పాల్గొనడం జరిగింది.

29-10-25 Samayam_Layout 1 10/29/2025 10:01 PM Page 8



# భారీ వర్షాల నేపథ్యంలో. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**.. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**పరిగి మున్సిపాలిటీ(మం) అక్టోబర్ 29,(సమయం న్యూస్) :** మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ లో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కోరారు. అదేవిధంగా నదులు, వాగులు, చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దని అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండి అని సూచించారు. కరెంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దని, చిన్న పిల్లలను ఇంట్లోనే వుండే విధంగా చూడాలని తెలిపారు. రైతులు తమ పంట పొలాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించాలని, భారీ వానలు వరదల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళకుండా తగు స్వీయ జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

**● పీఎంజి యువసేన సభ్యులు**



**శివంపేట్ అక్టోబర్ 29 ( సమయం న్యూస్) :** శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మరియు పీఎంజి యువజన సభ్యులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మృతి చెందడంతో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త తో పాటు పీఎంజి యువసేన సభ్యులు మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించారు. అనంతరం తన్నీరుసత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శివంపేట గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ రాజి పేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, తాజా మాజీ వార్డు సభ్యులు బి, పోచ గౌడ్.ఎం, సింహం. వి, కొండల్. కే, అంజనేయులు. గ్రామ తెరాస అధ్యక్షులు ఎం ,లక్ష్మీ నరసయ్య. పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు ఎం, రాజు. డి అశోక్. ఎల్ గూండాస్వామి, పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు పాలకుర్తి & వర్ధన్నపేట నియోజకవర్గలా ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి!



"మొంథా తుఫాన్" ప్రభావం అత్యంత తీవ్రస్థాయిలో భయంకరమైన ఈదురు గాలులతో కూడిన వా తావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు తెలియజేసిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈరోజు మరియు రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు భయంకరమైన ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన నేపథ్యంలో ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నదులు చెరువులు వాగులు కల్వట్లు బ్రిడ్జిల దగ్గరికి వెళ్ళరాదు.అత్యవసర కిట్ ఆహారం, తాగునీరు, మందులు, ఫ్లాష్లైట్, బ్యాటరీలు, టార్చ్లైట్, ప్రథమ చికిత్స పెట్టె మరియు ముఖ్యమైన పత్రాలతో కూడిన ఒక అత్యవసర కిట్ను సిద్ధంగా ఉంచుకోవాలి.విద్యుత్ తీగలు తెగిపడితే వెంటనే కరెంటు లైన్ మాన్ కీ తెలియజేయండి ప్రజలందరూ కరెంటు విషయంలో అత్యంత జాగ్రత్త వాహిచాలి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండి. చిన్నపిల్లలు ఇంట్లోనే ఉండండి బయటికి రానివ్వకండి. రైతులు వారి పంట పొలాల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించండి. ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అన్ని శాఖల ప్రభుత్వ ఉ ద్యోగులు స్థానికంగా అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు చేపట్టండని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు సూచనలిచ్చారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి




**పటాన్ చెరు, జిన్నారం, అక్టోబర్ 29(సమయం న్యూస్) :**నీటికుంటలో పడి వ్యక్తి అనుమానాస్పద మృతి చెందిన సంఘటనసంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కిష్టయ్య పల్లి గ్రామంలో బుధవారం జరిగింది.స్థానికులు కథనం ప్రకారం కిష్టాయపల్లి శివారులో గల వాటర్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇంద్రజిత్ పాల్ (26)వ్యక్తి నీటి కుంటలో పడి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి తెలిపారు.

# చిరుధాన్యాల సాగేది..!

**● ఆరోగ్య చైతన్యంలో పెరిగిన వినియోగం.**

**● ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి.**





**రాయపోల్, అక్టోబర్ 29:** గత కొన్ని సంవత్సరాల క్రితం రైతులు చిరుధాన్యాలు పండించడంలో అధిక ప్రాధాన్యత ను ఇచ్చేవారు. చిరుధాన్యాలను అప్పట్లో ప్రజలు కూడా ఎక్కువగా వినియోగించేవారు. అప్పట్లో వరి సాగు విస్తీర్ణం చాలా తక్కువగా ఉండేది. ఇక వాణిద్య పంట పత్తి సాగు అప్పట్లో అసలే లేదు. ప్రస్తుతం పత్తి సాగు విస్తీర్ణంలో అప్పట్లో చిరుధాన్యాల్లో ఎక్కువగా జొన్న పంట ఎక్కువగా పండించేవారు. ఆ తర్వాత సజ్జలు పండించేవారు. రాయపోల్ మండలంలో వరి సాగు, పత్తి సాగు విస్తీర్ణం అధికంగా పెరిగింది. దీంతో చిరుధాన్యాల సాగు పూర్తిగా తగ్గిపోయింది. సజ్జల ఊసే లేకుండా పోయింది. కొన్ని ప్రదేశాల్లో మాత్రమే జొన్నలు పండిస్తున్నారు. వ్యవసాయ బోర్ల ద్వారా సాగు నీరు సమృద్ధిగా లభిస్తుండడంతో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు అధికంగా సాగు చేస్తున్నారు. దీంతో చిరుధాన్యాల సాగు ఊసే లేకుండా పోయింది.

**ఆరోగ్య చైతన్యంతో పెరిగిన వినియోగం.**

ఇటీవల ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెరిగిపోతున్నడంతో పోషక విలువలు గల చిరుధాన్యాలతో చేసిన ఆహార విని యోగం పెరుగుతుంది. ఫలితంగా మార్కెట్లో చిరుధాన్యాల డిమాండ్ పెరిగింది. జొన్నలు, సజ్జలు, రాగులు,కొర్రలు తదితర చిరుధాన్యాలకు ఆదరణ పెరిగింది. ప్రస్తుతం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జొన్న రొట్టెల విక్రయం ఓ చిరు వ్యాపారంగా తయారయింది. కొన్నిచోట్ల టిఫిన్ సెంటర్లలో రాగుల ఇడ్లీలు తయారు చేస్తున్నారు. వీటిని చాలామంది ఇష్టపడుతున్నారు. కొన్నిచోట్ల రాగి జావను తయారుచేసి విక్రయిస్తున్నారు. ఆరోగ్య రక్షణలో భాగంగా కొద్దిమంది ఇండ్లలో ఉదయం పూట చాయ్ కి బదులు రాగి జావా తాగుతున్నారు. సిద్దిపేట జిల్లాలో రాగులు, సజ్జలు,కొర్రలు వంటి చిరుధాన్యాలు అసలే పండించడం లేదు. దీంతో ఇతర రాష్ట్రాల నుండి వచ్చే చిరుధాన్యాలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి.

# దేశాన్నే రూపొందించిన దార్శనికుడు : సర్దార్ పటేల్

**● 31 న ఏక్తా దివస్ సందర్భంగా**

**ఖమ్మం అక్టోబర్ 29 : ( సమయం న్యూస్ ) :** 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు, త్రివర్ణ పతాకం దేశమంతటా ఎగురవేయబడింది, కానీ "ఒకే భారతదేశం" అనే ఆలోచన అప్పటికే పెళుసుగా ఉంది. ఉపఖండం భూభాగాల విడిపోయి ఉంది, ఒకవైపు బ్రిటిష్ ఇండియా, మరోవైపు 560 కి పైగా రాచరిక రాష్ట్రాలు, ఒక్కొక్కటి దాని స్వంత పాలకుడు, సైన్యం ఎన్నో ఆశయలు. ఒకే ప్రజాస్వామ్య గణతంత్ర కల కు హామీ ఇవ్వబడలేదు.

ఈ చారిత్రక సందర్భంలోనే అప్పటి భారత ఉప ప్రధానమంత్రి, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమైక్యతకు రూపశిల్పిగా ఎదిగారు. పటేల్ దృఢ సంకల్పం, దౌత్యం, దూరదృష్టితో కలిసి, ఆ భిన్నమైన సంస్థలను ఒకే దేశంగా ఏకం చేసింది.పటేల్ కృషికి మార్గనిర్దేశం చేసిన ఐక్యత స్ఫూర్తి ఆధునిక భారతదేశానికి పునాదిగా మారింది అని చరిత్రకారుడు రాజ్మోహన్ గాంధీ అన్నారు. ఆ ఆదర్శవాదం, వాస్తవికత దేశాన్ని కలిపి ఉంచింది.

**ఏకీకరణ యొక్క లక్ష్యం..**దృఢ నిశ్చయం,రాజకీయ చతురతతో, పటేల్ఆయన కార్యదర్శి వి.పి. మీనన్, యువరాజులను భారతదేశంలో విలీనం చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. విలీన ఒప్పందాన్ని చట్టపరమైన సాధనంగా ఉపయోగించి, పటేల్ వారి బాధ్యత, విధిని ప్రోత్సహించారు.

**విలీన సాధనం.**1949 మధ్య నాటికి, హైదరాబాద్, జునాగఢ్, కాశ్మీర్ వంటి కొన్ని సంక్లిష్టమైన ప్రాంతాలు మినహాయించి దాదాపు అన్ని సంస్థానాలు భారత యూనియన్లో చేరాయి. పటేల్, "ప్రతి భారతీయుడు ఇప్పుడు తాను రాజ్పుత్, సిక్కు లేదా జాట్ అని మర్చిపోవాలి. తాను భారతీయుడని గుర్తుంచుకోవాలి" అని అనేవాడు. ఇది కేవలం రాజకీయ చర్చలు కాదు, స్వతంత్ర భారతదేశ రాజ్యనిర్వహణలో మొదటి ఘట్టం, దాని స్వరూపం, స్ఫూర్తి, పరిపాలనా ఐక్యతను నిర్వచిం చింది.

**ఏకీకరణకర్త నుండి జాతి నిర్మాత వరకు...** పటేల్ ప్రభావం ఏకీకరణకు మించి విస్తరించింది. మొదటి హోం మంత్రిగా, ఆయన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్)ల సృష్టిని పర్యవేక్షించారు, వాటిని సమర్థవంతమైన పాలన ద్వారా దేశానికి అనుబంధ సంస్థలుగా ఊహించారు. ఆయన దార్శనికత భారతదేశానికి ఏడు దశాబ్దాలకు పైగా నిలిచి ఉన్న ఉక్కు చట్రాన్ని ఇచ్చింది."భారతదేశ ఐక్యత బలం ద్వారా సాధించబడలేదు, నమ్మకం ద్వారానే సాధ్యమైంది" అని పటేల్ ఒకసారి వ్యాఖ్యానించారు. ఇది ఆయన రాజకీయ తత్వశాస్త్రం యొక్క అత్యంత శాశ్వత సత్యాలలో ఒకటిగా మిగిలిపోయింది.

**ఏక్తా దివస్ (అక్టోబర్ 31) యొక్క శాశ్వతమైన అర్థం...** పటేల్ చేసిన అసమానమైన కృషిని గుర్తించి, భారత ప్రభుత్వం 2014లో అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) గా ప్రకటించింది. ఈ రోజును ఇప్పుడు ఐక్యతా పరుగులు, ప్రజా ప్రతిజ్ఞలు, గొప్ప ఏక్తా పరేడ్లతో గుర్తించారు, ఇది భారతదేశం ఐక్యంగా ఉండాలనే సమిష్టి సంకల్పానికి ప్రతీక.ఈ సంవత్సరం భారతదేశం సర్దార్ పటేల్ 150వ జయంతిని జరుపుకుంటున్న తరుణంలో, ఆయన ప్రాముఖ్యత గతంలో కంటే మరింత పదునుగా ఉంది. రాజకీయ ధ్రు-వణత, సాంస్కృతిక సంక్లిష్టత ఉన్న ఈ యుగంలో, పటేల్ ఉదాహరణ ఐక్యత అనేది ఒక నినాదం కాదని, అది ఒక నిరంతర పౌర విధి అని మనకు గుర్తు చేస్తుంది.

**వారసత్వం పునరుద్ధరించబడింది.**స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఎనిమిది సంవత్సరాలు గడిచినా, భారతదేశ అంతర్గత ఐక్యత ఇప్పటికీ పెంపకాన్ని కోరుతోంది. ప్రాంతీయ ఆకాంక్షలు, సామాజిక లోపాలు, భాషా విభజనలు తరచుగా సమాఖ్య నిర్మాణం యొక్క బలాన్ని పరీక్షిస్తాయి. కానీ పటేల్ స్ఫూర్తి ప్రతి ఏకాభిప్రాయంలో, మెరుగైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతి సమిష్టి ప్రయత్నాన్ని సహిస్తుంది.ఆయన సందేశం దశాబ్దాలుగా ప్రతిధ్వనిస్తుంది: "ఐక్యత లేని మానవశక్తి బలం లేనిది. సమన్వయంతో,సరిగ్గా ఐక్యంగా ఉండకపోతే బలం కాదు." ఈ సారాంశంలో, అది ఆయన సృష్టించడంలో సహాయపడిన దేశానికి మూలస్తంభంగా మిగిలిపోయింది.

# తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుఖీ ఐఏఎస్ గారిని కలిసినా ఎమ్ ఆర్ ఆర్

**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ అక్టోబర్ 29**



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మల్కాజ్గిరి నియోజక వర్గంలోని వెంకటాపురం డివిజన్ యాదమ్మనగర్ పరిధిలో పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలు ు ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల వారు నివసిస్తున్న ప్రాంతంలో విద్యుత్ సదుపాయాలను మెరుగుపరచాలని కోరుతూ పలు అభ్యర్థనలు చేశారు.ఎమ్మెల్యే గారు ముఖ్యంగా క్రింది అంశాలను ప్రతిపాదించారు యాదమ్మ నగర్ ప్రాంతంలో విద్యుత్ బల్క్ మీటర్ల ఏర్పాటుకొత్త విద్యుత్ సబ్స్టేషన్ల ఏర్పాటునూతన ట్రాన్స్ఫార్మర్ల స్థాపన

సింగిల్ ఫేజ్ నుంచి త్రీ ఫేజ్ కన్వర్షన్బంచ్ కేబుల్స్ ఏర్పాటుఅవసరమైన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలపై ఎమ్మెల్యే గారు వినతిపత్రం అందజేయగా TGSPDCL చైర్మన్ % మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుఖీ, IAS గారు సానుకూలంగా స్పందిస్తూ త్వరితగతిన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, జెపిసి వెంకన్న, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి జిల్లా అక్టోబర్ ,29(సమయం):** అన్నదాతలు ఆం దోళన చెందాల్సిన అవసరం లేదని చివరి దాన్యపు గిం జ వరకు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని వనపర్తి శాసనసభ్యులుతూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.వనపర్తి జిల్లా పరిధిలో మొదటి విడతగా 396 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.మహిళా సంఘాల ద్వారా 170 కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘల 218 కేంద్రాలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 8 కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు.బుధవారం వనపర్తి జిల్లా పరిది లోని పెద్దమందడి మండలం వెల్టూరు,వనపర్తి మం డలం,చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను



ఎమ్మెల్యే మేఘా రెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలిసి ప్రారంభించారు.వరి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మె ల్యే ,కలెక్టర్ నిర్వాహకులకు సూ చిం చారు.ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ కీమ్యా నాయ క్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నా యకులు, వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

29-10-25 Samayam_Layout 1 10/29/2025 10:02 PM Page 9



# కనుల పండుగగా ఉద్దాల మహోత్సవం

- మార్మోగిన గోవిందా నామస్మరణ
- ఉత్సవానికి పోటెత్తిన భక్తజనం
- స్వామివారికి పాదుకులకు తాకేందుకు బారులు తీరిన భక్తులు



**చిన్న చింతకుంట అక్టోబర్29( సమయం న్యూస్).:** తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి ప్రతి రూపమైన మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ కొండల్లోని కాంచనగుహలో స్వయంభూగా వెలసి పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వడ్డేమాన్ లోని ఉద్దాల కర్మాగారంలో దళితులు నియమనిష్ఠలతో కురు మర్తి స్వామి, పద్మావతి అమ్మవార్ల పాదుకలను తయారు చేశారు. పల్లమర్రి లోని మేదరులు తయారు చేసిన చాట ఉద్దాల మండపానికి రాగానే స్వామివారి పాదుకలను చాటలో ఉంచి ఉద్దాల మండపం ముందు ఉంచారు. అక్కడ నెల్లి వంశీయులు తొలి పూజ చేయగానే స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, బాలల హక్కుల పరిరక్షణ రాష్ట్ర చైర్ పర్సన్ సీత దయాకర్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక,డైరీ అభివృద్ధి ,మత్స్య,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ, దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పాదుకలు ఉన్న చాటను తలపై ఉంచుకునేందుకు ఒకరినొకరు పోటీ పడ్డారు. అక్కడ వేలాదిగా తరలి వచ్చినభక్తులు సమక్షంలో ఉద్దాల మండపం నుంచి సమీపంలోని ఊక చెట్టు వాగు లోకి తీసుకెళ్లారు. అక్కడ వేలాదిగా తరలివచ్చిన భక్తజనం స్వామివారి పాదుకలను తాకేందుకు పోటీపడ్డారు. పోలీసులు పాదుకలు ఉన్న చాటను భక్తుల తలపై మీదుగా తీసుకెళ్లారు. అక్కడ తిరునాళ్లు తలపించింది. అక్కడి నుంచి అప్పంపల్లి గ్రామ సమీపంలోని చిల్లబాట వెంబడి పాదుకులను తీసుకెళ్లారు. తిరుమలాపూర్ గ్రామానికి చేరగానే భక్తులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి పాదుకలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై స్వామి వార్ల పాదుకలను ఉంచి ఊరేంపుగా ఉద్దాల గుండుకు చేర్చారు. అక్కడ వేలాదిగా తరలివచ్చిన భక్తజనం శివసతుల నాట్యాలు, భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి. కొండ దిగువన జాతర మైదానంలో స్వామివారి పాదుకలను ఉంచిన ట్రాక్టర్ మూడు ప్రదక్షిణలు నిర్వహించారు అనంతరం కొండపై గల స్వామివారి ఆలయానికి చేర్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉద్దాల మండపంలో స్వామివారి పాదుకలను ఉంచి భక్తులకు దర్శనం ఇచ్చారు. శాసన సభ్యులు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర పశు సంవర్ధక,డైరీ అభివృద్ధి ,మత్స్య,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ,లు పాల్గొన్నారు. ఎస్.పి.డి.జానకి బందోబస్తు పర్యవేక్షించారు

# రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ అక్టోబర్29( సమయం న్యూస్). :** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం భీంపూర్ మండలంలోని గొల్లఘాట్ గ్రామంలో పీఎం-జన్మన్ పథకం ద్వారా మంజూరైన రహదారి పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు తక్షణమే ప్రారంభించి, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌తో పాటు పంచాయతీ రాజ్ విభాగం ఈఈ శివరాంను ఆదేశించారు. గ్రామీణ రహదారులు పూర్తి అయితే ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తాగునీటి సరఫరా లోపం గురించి తెలియజేయగా, కలెక్టర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భీంపూర్ మండలం జెడ్‌పీ రోడ్డునుంచి గొల్లఘాట్ వరకు 5 కిలోమీటర్ల రహదారి పనికి రూ. 448.00 లక్షలు, అదేవిధంగా ఆదిలాబాద్ రూరల్ మండలం జెడ్‌పీ రోడ్డునుంచి బుర్కి వరకు 7 కిలోమీటర్ల రహదారి పనికి రూ. 614.00 లక్షలు అంచనా వ్యయంతో పీఎం-జన్మన్ నిధులు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, శానిటేషన్ కార్యక్రమాలు, ప్రజా సేవల అమలుపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సతీష్ సంబంధిత వివరాలను అందించారు. అదే విధంగా గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచిస్తూ, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. భోజన స్టాక్, విద్యార్థుల హాజరును పరిశీలించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల ప్రయోజనం ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఆదిలాబాదు గ్రామీణ మండలం అశోదబుర్కి గ్రామానికి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న పీఎం జన్మన్ రోడ్డు పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, తహసీల్దార్ నలంద ప్రియ, ఉపాధ్యాయుడు లక్ష్మీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలి

- కలెక్టర్ పి. ప్రావీణ్య.





సంగారెడ్డి అక్టోబర్29( సమయం న్యూస్)

ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి జిల్లాలో "ఆయిల్ పామ్ పంట అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ పంట ఆర్థికంగా లాభదాయకం. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో ఈ పంట విస్తరణకు రైతులు ముందుకు రావాలి. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ప్రోత్సాహక పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయి అని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు ప్రతి మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన భూభాగాలను గుర్తించాలి. రైతులకు తగిన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పి.ఎ.సి.ఎస్. సెక్రటరీ లు గ్రామస్థాయిలో రైతులను చైతన్యపరచడం లో కీలకపాత్ర పోషించాలి అని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి, సహకార సంఘాల ప్రతినిధులు, రైతులు, పి.ఎ.సి.ఎస్. సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నియామకం






**వనపర్తి జిల్లా అక్టోబర్ 29 (సమయం) :** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, అనుబంధ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ని నియమిస్తూ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రవీణ్ చక్రవర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు వివిధ రంగాలలోని ప్రొఫెషనల్స్ ను ఏకతాటిపై తీసుకునిరావాలని ఆదిత్య రెడ్డి కి ప్రవీణ్ చక్రవర్తి సూచించారు. తనపై నమ్మకంతో అప్పగించిన భాద్యతలను నిబ్బద్దతో రాష్ట్రంలో ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతానికి తన శ్రాయశక్తుల కృషి చేస్తానని డాక్టర్ ఆదిత్య రెడ్డి కృషిచేస్తానన్నానారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్న రెవెన్యూ అధికారులు.

- తహసీల్దార్ ఎక్బాల్.



**వరంగల్ అక్టోబర్29( సమయం న్యూస్) :** వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జి ఖిలా వరంగల్ ప్రా ంతాలలో కురుస్తున్న కుండపోత వర్షంలో స్థానిక ప్రజలను సం దర్శించి వారి బాగోగులను తెలుసుకుంటూ వారికి తగు సూచనలు ఇస్తూ అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప బయటికి రావద్దు అని వారికి అండగా ప్రభుత్వం, మరియు అధికారులం ఉంటాము అని స్థానిక ప్రజలకు సూచనలు ఇస్తూ. వాగులను లోతట్టు ప్రాంతాలను ,చెరువులను పర్యవేక్షిస్తు . ప్రజలకు కావల్సిన్ అవసరాలను తెలుసుకుంటున్న స్థానిక ఎంఆర్‌ఓ ఇక్బాల్ ,ఆర్ ఐ కీర్తన్ మరియు జూనియర్ అసిస్టెంట్లు వంశీ ,శివ , జి పిఓ సుభాష్ .

# తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

- అన్ని కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్



**చేగుంట అక్టోబర్29( సమయం న్యూస్) :** మొంథా తుఫాను నేపథ్యంలో క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం చేగుంట మండలంలోని కర్నాల్ పల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

29-10-25 Samayam_Layout 1 10/29/2025 10:02 PM Page 10



# తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

● కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం అక్టోబర్29( సమయం న్యూస్) :** వాతావరన శాఖజిల్లా కి ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో... క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారుతుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల... రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులను బుధవారం ఉదయం టెలి కాన్ఫెరెన్స్ ద్వారా ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయి-ంలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

# జీవనోపాధులలో భాగంగా కౌజు పిట్టల యూనిట్ల గ్రౌండింగ్

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం అక్టోబర్29( సమయం న్యూస్).**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గారి ఆదేశాల మేరకు జీవనోపాధుల అభివృద్ధి కార్యక్రమాల కింద జిల్లాలో ఎక్కువ సంఖ్యలో కౌజు పిట్టల యూనిట్లను గ్రౌండింగ్ చేయాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలో కౌజు పిట్టలు మరియు పోటేళ్ల పెంపకం యూనిట్లను గ్రౌండింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుమక్క, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వెంకయ్య, మండల వరంకటేశ్వరరావు మరియు సీసీలు పాల్గొన్నారు

# ఈవీఎంల రెండో విడత రాండమైజేషన్ పూర్తి



**హైదరాబాద్, అక్టోబర్ 29,( సమయం న్యూస్).:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఏర్పాట్లలో భాగంగా, బుధవారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నియమించిన జనరల్ ఆబ్జర్వర్ రంజిత్ కుమార్, పోలీస్ ఆబ్జర్వర్ ఓం ప్రకాశ్ త్రిపాఠీ, వ్యయ పరిశీలకుడు సంజీవ్ కుమార్ లాల్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల ఏజెంట్లు సమక్షంలో ఈసీఐ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించారు.

కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రిటర్నింగ్ ఆఫీసర్ పి. సాయి రామ్ తదితర ఎన్నికల అధికారులు హాజరయ్యారు.ఈ రాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను నిష్పక్షపాతంగా కేటాయించడం జరుగుతుంది.

# కొట్టుకుపోయిన హిమాయత్సాగర్ సర్వీస్ రోడ్డు

**హైదరాబాద్ అక్టోబర్29( సమయం న్యూస్).:** మొంథా తుఫాన్ ప్రభావంతో రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో హిమాయత్సాగర్, ఉస్మాన్సాగర్ జంట జలాశయాలు నిండుకుండాల మారాయి. అధికారులు గేట్లు ఓపెన్ చేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

హిమాయత్సాగర్ ORR సర్వీస్ రోడ్డు ఎగ్జిట్-17 వద్ద ప్రవాహ ఉద్ధృతికి రోడ్డు కొట్టుకుపోయింది. నీరు రోడ్డుపై నుండి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటువైపు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు.

# మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్ధవంతంగా చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల అక్టోబర్29( సమయం న్యూస్).:** అమృత్ 2.0 పథకం క్రింద జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని, ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డి.టి.సి.పి. సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, మంచిర్యాల డి.టి.సి.పి.ఓ. సంపత్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, మందమర్రి మున్సిపల్ అధికారులకు మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. నగరం ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్‌లు రూపొందించవచ్చని, నూతన డేటాను ప్రతిబింబించేలా జి ఐ ఎస్ ఆధారిత ప్లాన్‌లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, తరగతుల వారీగా జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర ప్రజాసేవలు ప్రణాళికాబద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 37.67 కిలోమీటర్ల ఏరియాలో, మందమర్రి మున్సిపల్ పరిధిలో 38.98 కిలోమీటర్ల ఏరియాలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని, సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని, కార్యక్రమ నిర్వహణ కొరకు టిపిబివోలు, వార్డు ఆఫీసర్ లను సహాయకులుగా నియమించి బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్ లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమ-ర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి.

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాల పల్లి అక్టోబర్29( సమయం న్యూస్).:** బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు.జిల్లాలో సహకార సంఘాలు, డిఆర్డీఏ ద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లుపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసంచులు, టర్పాలిన్‌లు,ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు.కొనుగోలు జరిగిన వెంటనే ఏపీఎంలు, సహకార సంఘాల సీసీలు రైతుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, గరిష్టంగా 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు సమన్వయం పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు.ఈ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయండి.

- క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు.
- వరద ప్రాంతాల్లో వెళ్లవద్దని ప్రజలను కోరిన జిల్లా కలెక్టర్.
- నీరు నిలిచిన ప్రాంతాల్లో వెళ్లవద్దని కోరిన కలెక్టర్
- గుర్తించిన ప్రమాద స్థాలలో హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు
- రాత్రి సమయంలో కూడా ప్రజలకు కనపడే విధంగా విద్యుత్ లైట్ లా తో హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయండి.



**భూపాల పల్లి అక్టోబర్29( సమయం న్యూస్).:** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, భూపాలపల్లి మరియు మహదేవ్‌పూర్ - 1, 2 డివిజన్‌ల ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రుల సమన్వయ అధికారి, విద్యుత్, విద్యా, ప్రణాళిక, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, నదులు-వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాల దృష్ట్యా అత్యవసర చర్యలు, సహాయక చర్యలు, ప్రమాద నివారణ చర్యలపై సూచనలు జారీ చేశారు.జిల్లాలోని వాగులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, ప్రమాద సూచన కేంద్రాలపై నిరంతర నిఘా పెట్టాలని ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు చేయాలని సూచించారు.వాతావరణ శాఖ హెచ్చరికలను వెంటనే రైతులకు, ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అత్యవసర సేవల సిబ్బంది 24ఐ7 అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రానున్న రెండు రోజులు మొంథా తుఫాను ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశముండడంతో ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ గారు సూచించారు.ఇంటి నుండి చాలా అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదుపొంగుతున్న వాగులు, నదులు, చెరువులను దర్శించడానికి వెళ్లొద్దుచెరువుల బండల పరిరక్షణకు స్థానిక శాఖలు చర్యలు తీసుకోవాలి రహదారులపై నీరు ప్రవహించే ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు నియంత్రించాలిశిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, భవనాలలోని ప్రజలు, విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలిఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీ అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్య, వైద్య, ప్రణాళిక, వ్యవసాయ, సంక్షేమ శాఖల అధికారులు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

సమయం


# వర్షం కారణంగా మొదటి టీ20 రద్దు

## సూర్యకుమార్, శుభ్‌మాన్ గిల్‌ల విధ్వంసం

కాన్‌బెర్రాలో వర్షం క్రికెట్ అభిమానుల ఆనందంపై నీళు చల్లింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మొదటి టీ20 మ్యాచ్ రద్దు అయ్యేందుకు కారణమైంది. వర్షం కారణంగా, కేవలం 58 బంతులు మాత్రమే ఆడగలిగారు. ఈ సమయంలో, టీం ఇండియా ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ -శుభ్‌మాన్ గిల్ ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. కానీ 10వ ఓవర్‌లో, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. వర్షం ఆగిపోవడానికి గంటన్నర పాటు వేచి ఉన్న తర్వాత కూడా ఆగలేదు. చివరకు చూసిన నిర్వాహకులు మ్యాచ్ రద్దు చేసినట్టు ప్రకటించారు. ఇప్పటికే వర్షం పడుతుందని భావించారు. మ్యాచ్ సకాలంలో ప్రారంభమైనప్పటికీ, ఆరో ఓవర్‌లో వర్షం వచ్చి దాదాపు అరగంట పాటు ఆటను నిలిపివేసింది. ఆ తర్వాత మ్యాచ్‌ను ఒక్కొక్కరికి 18 ఓవర్లకు కుదించారు. వర్షం తర్వాత మ్యాచ్ తిరిగి ప్రారంభమైనప్పుడు, సూర్య, గిల్ దూకుడుగా బ్యాటింగ్ ప్రారంభించారు. ఇద్దరూ ఆస్ట్రేలియన్ బౌలర్లను పూర్తిగా దెబ్బతీశారు, కానీ అకస్మాత్తుగా, 10వ ఓవర్‌లో మళ్ళీ భారీ వర్షం మొదలైంది, మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకుండా నిరోధించింది. వర్షం ప్రారంభమైనప్పుడు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లతో 39 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ 20 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 37 పరుగులు చేశాడు. భారత్ కేవలం 9.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది.టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే, భారత బ్యాట్స్ మెన్ తన నిర్ణయం తప్పని నిరూపించుకున్నాడు. అభిషేక్ శర్మ 14 బంతుల్లో 19 పరుగులు చేసి నాలుగు ఫోర్లు బాదాడు. నాథన్ అలెన్ అభిషేక్ ను అవుట్ చేశాడు. సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 39 పరుగులు చేశాడు, శుభ్‌మన్ గిల్ 20 బంతుల్లో అజేయంగా 37 పరుగులు చేశాడు. గిల్ నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ బాదగా, సూర్య మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. ఆస్ట్రేలియా తరఫున, జోష్ హాజిల్‌వుడ్ 3 ఓవర్లలో 24 పరుగులు ఇచ్చాడు. మాథ్యూ కున్హెమాన్ 2 ఓవర్లలో 22 పరుగులు, మార్కస్ స్టెయిన్స్ 1 ఓవర్లో 10 పరుగులు, నాథన్ ఎల్లిస్ 1.4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చాడు. జేవియర్ బార్ట్లెట్ 2 ఓవర్లలో 16 పరుగులు ఇచ్చాడు.



ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టీ20లో భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రికార్డు నెలకొల్పాడు. ఈ విధ్వంసక బ్యాట్స్‌మన్ రెండు సిక్సర్లు కొట్టి, టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 150 సిక్సర్లు కొట్టిన ప్రపంచంలో ఐదో ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు, అతను ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యే ముందు 159 మ్యాచ్‌ల్లో 205 సిక్సర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ తన దూకుడు విధానాన్ని కొనసాగించాడు. 10వ ఓవర్ మూడో బంతికి ఇన్నింగ్స్‌లో తన రెండో సిక్స్‌తో 150వ టీ20ఐ సిక్స్‌ను పూర్తి చేశాడు.




# 38ఏళ్ల వయసులో వరల్డ్ రికార్డ్

## వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి రోహిత్

### ఐసీసీ వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్ విడుదల

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతడు టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానానికి చేరుకున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులతో బ్యాట్స్‌మెన్‌గా వెనుదిరిగాడు రోహిత్ శర్మ. అయితే రెండో, మూడో మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాడు. 2వ వన్డేలో రోహిత్ శర్మ 73 పరుగులు చేయగా.. ముచ్చటగా మూడో వన్డేలో సెంచరీ చేయడమే కాకుండా 121 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తం సిరీస్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 3 మ్యాచ్‌ల్లో 202 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ గతంలో ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే, ఇప్పుడు అతను మూడో స్థానానికి పడిపోయాడు. గిల్ 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత, రోహిత్ శర్మ రెండు స్థానాలు ఎగబాకి 781 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి అంతగా గుర్తుండిపోయేది కాదు. మూడో వన్డేలో అతను 74 పరుగులు చేసినప్పటికీ.. కోహ్లీ గతంలో వరుసగా రెండు వన్డేల్లో డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐసీసీ ర్యాంకిం గ్స్‌పై ప్రభావం చూపింది. కోహ్లీ ఒక స్థానం దిగజారి టాప్-5 కంటే ఇంక దిగిపోయాడు. కోహ్లీ ప్రస్తుతం 745 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్, విరాట్ సుదీర్ఘ విరామం తర్వాత భారతదేశం తరపున ఆడుతున్నా రు. ఇద్దరు అనుభవజ్ఞులు ఇప్పుడు దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడుతున్నారు.

# శ్రేయస్ ఎలాంటి సర్జరీ జరగలేదు

## బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడి

సిడ్నీ వేదికగా జరిగిన ఆసీస్ మ్యాచ్‌లో భారత ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌కు తీవ్ర గాయం కావడంతో ఆస్పత్రిలో చేరారు. అతడి ప్లీహానికి గాయమవడంతో అంతర్గతంగా రక్తస్రావం జరిగి ఐసీయూలో చేర్చినట్లు వార్తలు వచ్చాయి. శ్రేయస్ అయ్యర్‌కు శస్త్ర చికిత్స జరిగిందని, కనీసం ఎనిమిది వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే శ్రేయస్ పరిస్థితిపై బీసీసీఐ మరోసారి స్పందించింది. శ్రేయస్ పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు పేర్కొంది. అతడు ఎలాంటి సర్జరీ చేయించుకోవడం లేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. 'శ్రేయస్ అయ్యర్ పరిస్థితి బాగానే ఉంది. వైద్యులు అనుకున్న దానికంటే వేగంగా శ్రేయస్ రికవరీ అవుతున్నాడు. డాక్టర్ రిజ్వాన్‌తో నిరంతరం టచ్‌లోనే ఉన్నాం. సిడ్నీ ఆసుపత్రిలోనే భారత జట్టు వైద్యుడు కూడా ఉన్నారు. పూర్తిగా కోలుకుని రావడానికి కనీసం ఎనిమిది వారాలు పడుతుందని అనుకుంటున్నాం. కానీ, శ్రేయస్ తీరును చూస్తే ఇంకాస్త ముందుగానే కోలుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. వైద్యులు కూడా శ్రేయస్ పరిస్థితి మెరుగుదల బాగా ఉందని తెలిపారు. ఇప్పటికే అతడు తన రోజువారీ కార్యక్రమాలను చేసుకుంటున్నాడు.



గాయం తీవ్రంగా అయి ఉండొచ్చు. కానీ ప్రమాదం నుంచి మాత్రం బయటపడ్డాడు. ఇప్పటికే ఐసీయూ నుంచి శ్రేయస్‌ను సాధారణ రూంకు మార్చారు' అని సైకియా వివరించారు. ఇక శ్రేయస్?కు శస్త్రచికిత్స జరిగినట్లు సోషల్? మీడియాలో వార్తలు వచ్చాయని సైకియా అన్నారు. కానీ అతడికి ఎలాంటి సర్జరీ జరగలేదని చెప్పారు. అయితే శ్రేయస్ ప్లీహంలో అంతర్గత రక్తస్రావం అయ్యిందని, దానిని ఆపేందుకు భిన్నమైన వైద్య ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. అందుకే, చాలా త్వరగా రికవరీ అవుతున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి గాయాలు ఉన్నప్పుడు కనీసం ఏడు రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని అన్నారు. వేగంగా కోలుకుంటున్నప్పటికీ శ్రేయస్ కూడా ఆసుపత్రిలోనే ఉంటాడని సైకియా స్పష్టం చేశారు. సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో క్యాచ్‌ను అందుకునే క్రమంలో శ్రేయస్ అదుపు తప్పి నేలపై పడ్డాడు. దీంతో పక్కటెములకు గట్టి దెబ్బ తగిలింది. వెంటనే బీసీసీఐ మెడికల్ టీమ్ శ్రేయస్?ను ఆసుపత్రికి తరలించింది. పక్కెటెముకల్లో అంతర్గతంగా రక్తస్రావం అయినట్లు వైద్యులు గుర్తించారు. దీంతో అతడిని ఐసీయూలో చేర్చారు. ఇప్పటికే శ్రేయస్ కుటుంబసభ్యులు ఆస్ట్రేలియాకు పయనమైంది. కాగా, ఈ సిరీస్‌కు ముందు అయ్యర్?ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. తొలి మ్యాచ్‌లో ఫెయిలైన అయ్యర్ రెండో వన్డే హాఫ్ సెంచరీతో రాణించాడు. అడిలైడ్? వేదికగా జరిగిన ఈ మ్యాచ్?లో అయ్యర్ 61 పరుగులు చేశాడు. ఇక మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తుండగానే గాయపడ్డాడు. శ్రేయస్ మళ్లీ ఆడాలంటే దాదాపు రెండు మూడు నెలల వరకు ఆగాల్సి వస్తోంది. ఇక ఆసీస్ టూర్‌లో భాగంగా భారత్? జట్టు 5 టీ20ల సిరీస్‌ను ఆడనుంది. బుధవారం కాన్‌బెర్రా వేదికగా మొదటి? మ్యాచ్ జరగనుంది. మూడు వన్డేల సిరీస్‌ను టీమ్‌ఇండియా ఇప్పటికే 2-1 తేడాతో కోల్పోయింది.



# నన్ను విలన్‌గా మార్చేశారు

## భారత స్టార్ బౌలర్ మహమ్మద్ షమీ

భారత స్టార్ బౌలర్ మహమ్మద్ షమీ టీమిండియాకు దూరంగా ఉన్నప్పటికీ.. రంజీ ట్రోఫీలో సంచలనం సృష్టిస్తున్నాడు. రంజీ ట్రోఫీలో అద్భుతంగా రాణించి తాను రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిరూపించుకుంటున్నాడు. రంజీ ట్రోఫీలో రెండు మ్యాచ్‌లలో 15 వికెట్లు తీసి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడమే కాకుండా సెలెక్టర్లకు గట్టి సమాధానమిచ్చాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో గుజరాత్‌తో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టి బెంగాల్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం టీమిండియాలో ఎంపిక కాకపోవడంపై జరుగుతున్న వివాదంపై షమీ కీలక ప్రకటన చేశాడు.మంగళవారం గుజరాత్‌పై రెండో ఇన్నింగ్స్‌లో షమీ 38 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి, తన జట్టుకు 141 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందించాడు. మ్యాచ్ తర్వాత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక కాకపోవడంపై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యల గురించి అడగ్గా, షమీ ఇలా అన్నాడు."నాకు తెలుసు, ఈ ప్రశ్న వస్తుందని. నేను ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటాను. మీరు నన్ను అప్పటికే విలన్‌గా మార్చేశారు. దీని గురించి నేను ఇంకేం చెప్పగలను? ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ప్రతి చిన్న విషయాన్ని వక్రీకరించి చూపిస్తున్నారు. నా పని కేవలం బాగా ప్రదర్శన ఇవ్వడం, ఫిట్‌గా ఉండి భారత జట్టు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం. నాకు అవకాశం దొరికినప్పుడల్లా నా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాను. మిగతాదంతా సెలెక్టర్లపై ఆధారపడి ఉంటుంది." అని పేర్కొన్నాడు. షమీ ఇంకా మాట్లాడుతూ.. "ఒక కష్టమైన దశ నుంచి బయటపడి బాగా రాణించడం చాలా సంతోషాన్నిస్తుంది. ప్రపంచ కప్ తర్వాత నా సమయం చాలా కష్టంగా, బాధాకరంగా ఉంది. కానీ ఆ తర్వాత నేను రంజీ ట్రోఫీ, వైట్-బాల్ క్రికెట్, ఐపీఎల్, దులీప్ ట్రోఫీ ఆడాను. ఇప్పుడు నా ఫామ్ మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. నాలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని నేను స్పష్టంగా అనుభూతి చెందుతున్నాను" అని చెప్పాడు.షమీ అహ్మదాబాద్‌లో జరిగిన 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత ఏడాదికి పైగా టీమిండియాకు దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులోకి తిరిగి వచ్చాడు. భారత జట్టు తరఫున చివరి మ్యాచ్ 2025 మార్చి 9న దుబాయ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్. అప్పటి నుంచి మహమ్మద్ షమీ టీమిండియాలోకి తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాడు.షమీ చిన్ననాటి కోచ్ మొహమ్మద్ బద్రుద్దీన్ మంగళవారం మాట్లాడుతూ.. షమీ తన ఫామ్‌ను తిరిగి పొందాడని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని అన్నారు. "అతని ఫామ్ తిరిగి వచ్చింది, అతను 100 శాతం ఫిట్‌గా ఉన్నప్పుడు మాత్రమే ఇలా జరుగుతుంది. షమీకి ఫామే ముఖ్యం. ఒకసారి అతనికి ఫామ్ దొరికితే, అతను వేరే బౌలర్‌గా మారిపోతాడు. ఈ రోజు నేను చూసింది పాత షమీని. నాకు ఎటువంటి లోపం కనిపించలేదు" అని కోచ్ వ్యాఖ్యానించాడు.

# 6 పరుగులకే ఆలౌట్..

## బంగ్లా, మాల్దీవుల మహిళా క్రికెట్ జట్ల మధ్య మ్యాచ్

ఫాన్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన టీ20 క్రికెట్‌లో, ఒక జట్టు కేవలం 6 పరుగులకే ఆలౌట్ అయింది. మొదట్లో ఈ చెత్త రికార్డును ఎవరూ నమ్మలేదు. ఎందుకంటే, టీ20 క్రికెట్‌లో ఇంత స్కోరును ఊహించడం కష్టం. ఈ మ్యాచ్ స్కోరు కార్డు ఒక పీడకల లాంటిది. ఒక జట్టు 20 ఓవర్లలో 250 పరుగులు దాటగా, మరొక జట్టు అదే టీ20 మ్యాచ్‌లో కేవలం 6 పరుగులు మాత్రమే చేసి చరిత్రలో ఒక అవమానకరమైన రికార్డును లిఖించింది. ఈ మ్యాచ్ డిసెంబర్ 5, 2019న దక్షిణాసియా క్రీడల మహిళల క్రికెట్ పోటీలో బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ జట్టు, మాల్దీవుల మహిళా క్రికెట్ జట్టు మధ్య జరిగింది. నేపాల్‌లోని పోఖారాలో జరిగిన మ్యాచ్‌లో, బంగ్లాదేశ్ కెప్టెన్ సల్మా ఖాతున్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తమ ఓపెనర్లు ఇద్దరినీ చౌకగా కోల్పోయింది. కానీ, నిగర్ సుల్తానా, ఫర్గానా హక్‌ల అద్భుతమైన భాగస్వామ్యం బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 255/2 పరుగుల భారీ స్కోరును సాధించింది.

19 పరుగుల స్వల్ప స్కోరుకే ఇద్దరు ఓపెనర్లను కోల్పోయిన తర్వాత, బంగ్లాదేశ్ జట్టు చౌకగా ఆలౌటవుతుందనే ఊహాగానాలు చెలరేగాయి. కానీ, నిగర్ సుల్తానా, ఫర్గానా హూక్‌ల అద్భుతమైన సెంచరీలు జట్టును



20 ఓవర్లలో 255 పరుగుల భారీ స్కోరుకు చేర్చాయి. ఈ మ్యాచ్‌లో సుల్తానా 65 బంతుల్లో 14 ఫోర్లు, మూడు సిక్సర్లతో అజేయంగా 113 పరుగులు చేయగా, ఫర్గానా హూక్ 53 బంతుల్లో 20 ఫోర్లతో సహా 110 పరుగులు చేశాడు. విశేషమైన విషయం ఏమిటంటే, ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ అజేయంగా నిలిచారు. జట్టు మొత్తం 255 పరుగులు సాధించడంలో సహాయపడింది. 255 పరుగులు చేసిన తర్వాత బంగ్లాదేశ్ విజయం సాధిస్తుందని 99% ఖచ్చితంగా ఉంది. కానీ మైదానంలో ఉన్న ప్రేక్షకులకు, బంగ్లాదేశ్‌కు కూడా ఈ మ్యాచ్‌లో 249 పరుగుల భారీ తేడాతో గెలుస్తుందని ఎవ్వరికీ తెలియదు. నిజానికి, 20 ఓవర్లలో 256 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే మాల్దీవుల మహిళా క్రికెట్ జట్టు 12.1 ఓవర్లలో కేవలం ఆరు పరుగులకే ఆలౌటైంది. షమ్మా అలీ అత్యధికంగా 2 పరుగులు చేశారు. సజా ఫాతిమత్, కినానాథ్ ఇస్మాయిల్ ఒక్కొక్క పరుగు చేయగా, మిగతా బ్యాటర్స్ ఖాతా తెరవలేకపోయారు. జట్టు మొత్తానికి రెండు పరుగులు అదనపు పరుగులుగా జోడించబడే పరిస్థితి ఏర్పడింది. బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ జట్టు తరపున రీతు మోని, సల్మా ఖాతున్ అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శనలు ఇచ్చారు. వీరు ముగ్గురు బ్యాటర్లను ఔట్ చేశారు. రీతు తన నాలుగు ఓవర్లలో 1 పరుగుకు మూడు వికెట్లు పడగొట్టింది. అందులో మూడు మెయిడెన్ ఓవర్లు కూడా ఉన్నాయి. అదే సమయంలో, కెప్టెన్ సల్మా తన 3.1 ఓవర్లలో 2 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టింది. రబేయా ఖాన్ తన రెండు ఓవర్లలో కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చి వికెట్ తీసుకోలేకపోయింది. అయితే, పూజా చక్రవర్తి, నహిదా అక్తర్ ఒక్కొక్క బ్యాటర్‌ను ఔట్ చేయడంతో, మాల్దీవులు 12.1 ఓవర్లలో కేవలం 6 పరుగులకే ఆలౌట్ అయింది.

30-10-25 Samayam_Layout 1 10/30/2025 3:56 AM Page 12





# మెగా 158లో నేను భాగం కావడం లేదు

## నటి మాళవికా మోహన్ ప్రకటన విడుదల

మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పని-చేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకోచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్‌రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' రూపొందుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది విడుదల కానుంది. అలాగే వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' రానుంది. వీటితో పాటు శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు ప్రాజెక్ట్‌లు లైనప్‌లో ఉన్నాయి. ఇక మాళవిక 'ది రాజాసాబ్' తో పలకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న ఈ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సినిమాల్లోకి స్టార్ వారసురాలు

## ఎంట్రీ ఇస్తున్న మహేశ్ బాబు మేనకోడలు జాన్వీ

సినిమాల్లోకి మరో స్టార్ వారసురాలు ఎంట్రీకి రంగం సిద్దమైంది. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి తొలిసారి హీరోయిన్ రంగ ప్రవేశం చేస్తుంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోదరి , నిర్మాత మంజుల కూతురు జాన్వీ స్వరూప్ కథానాయికగా తెరపైకి రానున్నట్లు వార్తలు వైరల్ అవుతూ సినీ వర్గాల్లో పెద్ద చర్చగా మారింది.2010లో సందీప్ కిషన్ హీరోగా మంజుల దర్వకత్వంలో వచ్చిన మనసుకు నచ్చింది సినిమాతో 10 ఏండ్ల వయసులోనే బాలనటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న జాన్వీ ఆపై తన కెరీర్‌పై దృష్టి పెట్టి ఉన్నత చదువులు పూర్తి చేసి డ్యాన్స్ ఇత్యాది అన్ని రంగాల్లో తర్ఫీదు తీసుకుని మల్టీ టాలెంటెడ్ అని అనిపించుకుంది. అయితే.. సినిమాలలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లుగా తాజాగా చేసిన గ్లామర్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. జాన్వీ గతంలో మనకు కనిపించిన దానికి విరుద్దంగా పూర్తిగా ఔట్ అండ్ ఔట్ స్టైల్, లుక్ మార్చి సరికొత్తగా ట్రెండింగ్ వేర్‌లో వివిధ డ్రెస్సింగ్లతో దర్శణమిచ్చి కృష్ణ, మహేశ్ బాబు అభిమానులను, నెటిజన్లను ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. మరోవైపు కృష్ణ కుమారుడు దివంగత రమేశ్ బాబు వారసులు జమకృష్ణ, సైతం హీరో హీరోయున్లుగా వేర్వేరు చిత్రాలతో ఎంట్రీ ఇస్తున్న సమాచారం తెలిసిందే. ఇది ఇలా ఉండగానే ఇప్పడు జాన్వీ కూడా సిద్ధమవుతుండడంతో కృష్ణ, మహేశ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.





# శ్రీలంకలో బిజీగా పెద్ది టీమ్

## జాన్వీ, రామ్‌చరణ్‌పై పాట చిత్రీకరణ




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరినట్లు సమచారం. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్‌ను మల్టిపుల్ లుక్స్‌లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది.



# బాహుబలి రిలీజ్‌పై రాజమౌళి ఇంటర్వ్యూ




ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలి సినిమా మళ్లీ రీ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' అనే పేరుతో రెండు భాగాలను ఒకే పార్టుగా అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయ-ఒబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా రాజమౌళి, ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొని, షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఇందులో ఫస్ట్ పార్ట్‌తో పాటు సెకండ్ పార్ట్‌కి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తాజాగా ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ఫుల్ వీడియోను చిత్రయూనిట్ విడుదల చేసింది.

# మాస్ జాతరకు తిరుగులేదు


## నటుడు రాజేంద్రప్రాసత్ వ్యాఖ్యలు వైరల్

రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్‌లో చూసి ఆనందించండని అన్నారు.




# పరేష్ రావెల్ ది తాజ్ స్టోరీపై కేసు దాఖలు

బాలీవుడ్ నటుడు పరేష్ రావల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వివాదాస్పద చిత్రం 'ది తాజ్ స్టోరీ'. ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా విడుదలని అడ్డుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ చిత్రం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని పిటిషనర్ ఆరోపించారు. అడ్వకేట్ షకీల్ అబ్బాస్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఇందులో ఆయన సెన్సార్ బోర్డు , కేంద్ర ప్రభుత్వం, చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు పరేష్ రావల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ చిత్రం తాజ్ మహల్ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపాడు. అలాగే ఒక ప్రత్యేక రాజకీయ సిద్దాంతాన్ని ఈ చిత్రం ప్రోత్సహిస్తోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ సినిమా విడుదలైతే మత విద్వేషాలకు దారితీసే అవకాశం ఉందని ఇది దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్‌ను తక్షణమే విచారించడానికి నిరాకరించింది. ఈ అంశాన్ని సాధారణ విచారణలో భాగంగా పరిశీలిస్తామని కోర్టు స్పష్టం చేసింది.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**